నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
బుధవారం 30 జూలై 2025 పేజీలు 13





ప్రజా సమస్యలను పరిష్కరించడం

# ప్రజాప్రతినిధి లక్ష్యం, లక్షణం...

- ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సమస్యలు రాకుండా చూస్తాం
- రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క
- తాండూరు నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు,స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, నూతన రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న డిప్యూటీ సీఎం



**తాండూరు/పెద్దేముల్, మేజర్ న్యూస్ (జూలై 29):** ప్రజా సమస్యలను పరిష్కరించడం ప్రజా ప్రతినిధి లక్ష్యం, లక్షణమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో పలు సంక్షేమ అభివృద్ధి శంకుస్థాపనలు,రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు శాసనసభ్యులు భుయ్యాని మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కందనెల్లి జిపిఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సభలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ.... మిగతా 3లో

ఉపాధ్యాయ సమస్యలను

## ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

టీచర్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి



కందుకూరు, మేజర్న్యూస్ ( జూలై 29): ఉపాధ్యాయులలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి హామీ ఇచ్చారు. కందుకూరు మండల పర్యటనలో భాగంగా మంగళవారం నేదునూరు పాఠశాలలో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రాథమిక పాఠశాలలో సెంకడరీ గ్రేడ్ లాంగ్వేజ్ ఉపాధ్యాయుల నియామకాలు జరిగితే పాఠశాలలో విద్యార్థులకు చదవడం, రాయడం ప్రాథమిక దశలోనే వస్తుందని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని తెలుగు,హిందీ,ఉర్దూ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి ప్రమోషన్లు ఇవ్వాలని, 1/2005 యాక్ట్‌ను రద్దు చేసే విధంగా కృషి చేయాలని ఏవీఎన్‌రెడ్డికి కోరారు. ఈసందర్భంగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో తపస్ సంఘం నాయకులు ఉపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ, ఎండి బషీర్, సురేష్, కృష్ణ, గ్లోరీ,కౌసల్య, శాంతి కుమారి, కరుణాకర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



చిగుళ్లపల్లి రమేష్ కుమార్

## చిగుళ్లపల్లి రమేష్ కుమార్ వర్సెస్ అర్థ సుధాకర్ రెడ్డి

-స్పీకర్ మంత్రి ముందే బూతులు తిట్టుకున్న ఇద్దరు నేతలు - గత కొంతకాలం నుండి ఇద్దరు మధ్య కొనసాగుతున్న విభేదాలు -అందరి ముందే తిట్టుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, -వికారాబాద్లో హాట్ టాపిక్ గా మారిన ఇద్దరి మధ్య గొడవ

3 లో



అర్థ సుధాకర్ రెడ్డి

తాండూరు ప్రాంతంలో ఉప ముఖ్యమంత్రి పర్యటనలో

## అడుగడుగున ఆటంకాలే....

-తమకు అన్యాయం జరిగింది అని రైతులు, రోడ్డు దుస్థితి పై బీజేపీ నేతల నిరసన
-దురుసుగా ప్రవర్తించిన కాంగ్రెస్ నేతలు, పోలీస్‌లు,
-ఉప ముఖ్య మంత్రి చొరవతో సద్దు మణిగిన నిరసనలు



తాండూరు, మేజర్ న్యూస్ (జూలై 29):వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతంలో మంగళవారం నాడు వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల కోసం విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పర్యాటనలల్లో అడుగడుగున నిరసన ఆటంకులు ఏర్పడ్డాయి. మిగతా 3లో

## పట్టుకోండి చూద్దాం..!

- పోలీసులకు సవాల్ విసరుతున్న దొంగలు
- దొంగతనానికి వచ్చి ఆమ్లెట్ వేసుకునేంత దర్జా
- గతి తప్పుతున్న గస్తీ - పేట్రేగుతున్న దొంగలు
- భయం గుప్పిట్లో పట్టణ వాసులు





ఆంజనేయులు గౌడ్ ఇంట్లో దుస్తులకు నిప్పంటించిన దొంగ (ఫైల్ ఫోటో)

షాద్‌నగర్, మేజర్న్యూస్ (జూలై 29): షాద్‌నగర్ పట్టణంలో దొంగల స్వైరవిహారం కొనసాగుతుంది. ఇంట్లో చోరీలకు వచ్చి తమదైన స్టైల్‌లో అందిన కాడికి దోచుకుంటున్న దొంగలు వారి దర్జా తనాన్ని ప్రద ర్శిస్తున్నారు. దొంగ తనానికి వచ్చిన వారు తమపని తాము చేసుకుంటూనే తాపీగా ఇంట్లో వ ంటలు చేసుకుని తినిపోయిన సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. మిగతా 2లో



## గొర్రెలకు, మేకలకు నీలి నాలుక నిరోధక టీకాలు వేయించాలి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 29) రైతులు గొర్రెలకు, మేకలకు నీలి నాలుక నిరోధక టీకాలు వేయించాలని శంకర్పల్లి, మహారాజ్పేట్ పశు వైద్యాధికారులు మానస రెడ్డి, శ్రావణి గౌడ్ లు అన్నారు. మంగళవారం రోజున సింగపురం, మహారాజ్ పేట్, జన్వాడ గ్రామాలలో గొర్రెలు మరియు మేకలకు నీలి నాలుగు నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, పశు వైద్యాధికారులు ఇచ్చే సలహాలు, సూచనలు తీసుకొని సమయానికి పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. ఈనెల 29 నుండి ఆగస్టు 8 వరకు బ్లూ టంగ్ వ్యాక్సిన్ నీలి నాలుక నిరోధక టీకాలు గొర్రెలు మరియు మేకలకు ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని వెంటనే కేటాయించాలని వినతిపత్రం అందజేత



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూలై 29) :రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలో భాగంగా 250 గజాల ఇంటి స్థలాన్ని తక్షణమే కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి అన్నారు.మంగళవారం రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ తహసీల్దార్ లకు ఉద్యమకారుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. సానుకూలంగా స్పందించిన మల్ రెడ్డి రాంరెడ్డి ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండ నెరవేర్చేలా తమవంతు సహకారం అందజేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షుడు నక్క జంగయ్య గౌడ్ ,పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు జోర్కా రామ్ ముదిరాజ్,నక్క శివలింగం గౌడ్, తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షుడు అందెకర్ బాబూలాల్, సీనియర్ ఉద్యమకారుడు కాటేపాక స్టైలాబ్ ,రాధా తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాలపై అధికారులకు ఫిర్యాదు చేస్తే... తప్పుడు ఆరోపణలు చేస్తారా

▶▶ మామిడిపల్లి మాజీ కార్పొరేటర్లపై మండిపడ్డ మద్ది రాజశేఖర్ రెడ్డి

▶▶ ప్రెస్టీజ్ కంపెనీ,వైష్ణోయ్ గ్రూప్ యాజమాన్యంపై బ్లాక్మెయిలింగ్ చేసినట్టు నిరూపిస్తే రాజకీయం నుండి తప్పుకుంటా ▶▶ మామిడిపల్లి దాసాంజనేయ స్వామి మీద ప్రమాణం చేసిన రాజశేఖర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 29):మామిడిపల్లిలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని అధికారులకు ఫిర్యాదు చేస్తే మామిడిపల్లి మాజీ కార్పొరేటర్లు సుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి వారిపై మండిపడ్డారు. తనపై జరిపిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయం నుండి తప్పుకుంటానని అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మామిడిపల్లి గ్రామంలో అతి పురాతన ఆలయమైన దాసాంజనేయ స్వామి మీద ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా మద్ది రాజశేఖర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. మామిడిపల్లి ప్రెస్టీజ్ కంపెనీ, వైష్ణోయ్ గ్రూప్ యాజమాన్యంపై బ్లాక్మెయిల్ చేస్తూ, డబ్బులు డిమాండ్ చేశానని బడంగ్ పేట్ కార్పొరేషన్ మామిడిపల్లి మాజీ కార్పొరేటర్లు తనపై నింద మోపడం కరెక్ట్ కాదని అన్నారు. మామిడిపల్లి ప్రభుత్వ భూములను కాపాడాలని అధికారులకు ఫిర్యాదు చేశానని, ఎక్కడైనా డబ్బులు తీసుకున్నట్టు నిరూపిస్తే రాజకీయం నుండి తప్పుకుంటానని, అందుకు నిదర్శనంగా మామిడిపల్లి గ్రామంలో ఉన్న దాసాంజనేయ స్వామి మీద ప్రమాణం చేశానని, మరి మాజీ కార్పొరేటర్లు మీరు కూడా ఎక్కడ కబ్జాలు చేయలేదని, ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని ఆ ఆంజనేయ స్వామి మీద ప్రమాణం చేసి నిరూపించుకోవాలన్నారు. అలా కానిపక్షంలో గ్రామంలో మీరు కబ్జా చేసిన భూముల వివరాలను ప్రజలకు తెలిసేలా కచ్చితంగా నిరూపిస్తానని అన్నారు. గ్రామంలోని ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం కాకుండా తాను పోరాటం చేస్తున్నానని, తనపై తన భార్య మీర్పేట్ మాజీ కార్పొరేటర్ మద్ది సబిత రాజశేఖర్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని, తప్పుడు ఆరోపణలు చేసిన బడంగ్ పేట్ మాజీ కార్పొరేటర్ల పై పరువు నష్టం దావా వేస్తానని రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

# పట్టుకోండి చూద్దాం..!

**మొదటిపేజీ తరువాయి...** ఇటీవల వెలుగుచూసిన ఓ దొంగతనం విషయంలో ఏకంగా దొంగ ఇంట్లోకి చొరబడి ఆమ్లెట్లు వేసుకుని తినిపోయాడంటే ఆ దొంగకు అంత ధీమా ఎక్కడి నుండి వచ్చిందనే ప్రశ్నలు వెల్లడవుతున్నాయి. రాత్రి సమయంలో తనను గుర్తించేవారు ఎవరూ ఉండరని, తాను చేస్తున్న దొంగ తనాన్ని పోలీసులు పసిగట్టే ప్రసక్తేలేదనే భావనలో ఆ దొంగ వ్యవహరించిన తీరు పట్టణంలో చర్చనీయాంశమవుతుంది. పోలీసులు నిత్యం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ వారి కళ్ళుగప్పి దొంగలు చేస్తున్న వికృత చేష్టలు పట్టుకొండి చూద్దాం అని పోలీసులకు సవాల్ విసిరిన విధంగా అనిపిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలో ఇటీవల జరిగిన సంఘటన ఇలాంటి పలు విమర్శలకు ఊతం ఇచ్చేలా ఉందనే చర్చ ప్రారంభమయ్యింది. కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన ఆంజనేయులు గౌడ్ పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీలో తిరుపతి గౌడ్ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఇటీవల తన తండ్రి అకాల మరణం కారణంగా సొంత గ్రామానికి వెళ్లాడు. గత ఆదివారం రాత్రి ఆంజనేయులు గౌడ్ ఇంటిలోనికి చొరబడ్డ దొంగ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో వంటగదిలోనికి వెళ్లి ఆమ్లెట్లు వేసుకుని తిన్నాడు. ఆ తరువాత ఇంట్లో నగదు, నగల కోసం వెతికినా ఏమీ లభించలేదు. దీంతో తన వికృత చేష్టలకు పనిచెప్పాడు. ఇంట్లో ఉన్న దుస్తులను, ఒక్కదగ్గరకు చేర్చి నిప్పంటించాడు. దీంతో ఆంజనేయులు గౌడ్ ఇంట్లో ఉన్న దుస్తులతో పాటుగా ఏసి, పరుపు మంచాలు ధ్వంసం అయ్యాయి. సరిగ్గా నెల రోజుల సమయంలో ఇదే కాలనీలో ఓ ఇంట్లోకి ప్రవే శించిన దొంగ అల్మారాలో ఉన్న తులంన్నర బంగారం చోరీ చేసి దర్జాగా వెళ్లిపోయాడు. ఇలాంటి ఘటనలు బయటకు తెలియడంతో షాద్నగర్ పట్టణంలో నివాసం ఉంటున్న వారు ఎప్పుడు ఏం జరుగుతుందోననే భయభ్రాంతులకు లోనవుతున్నారు. గతంలో కూడా కొంతమంది ఆఫీసర్స్ కాలనీతో పాటు పలు కాలనీల్లో దొంగలు ఆయుధాలు తీసుకుని ఇళ్లలోకి చొరబడే ప్రయత్నం చేసిన సిసి పుటేజీ వీడియోలు సామాజిక మాధ్య మాల్లో వెలుగు చూసిన సంఘ టనలు ఉన్నాయి. ఈ నేపథ్యం లోనే మినీ ఇండియాగా అన్ని ప్రాంతాలకు చెందిన వారు నివాసం ఉంటున్న షాద్నగర్ పట్టణంలో దొంగలు రోజురోజుకు పేట్రేగిపోతున్నారు. చిల్లర దొంగతనాలు మొదలుకొని పెద్ద దొంగతనాలు రోజూ పట్టణంలో ఎక్కడో ఓ చోట జరుగుతూనే ఉన్నాయి.



దొంగ కారణంగా ఆంజనేయులు గౌడ్ ఇంట్లో దగ్ధమైన ఏసి తదితర వస్తువులు

ఈ దొంగతనాలకు సంబంధించిన విషయాలు ఏవీ పెద్దగా మీడియా దృష్టికి రావడం గగనంగా మారింది. చాలా కేసుల్లో బాధితులు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసి నిందితుల గుర్తింపు కోసం వేచి చూస్తున్నట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో దొంగలు విసురుతున్న సవాల్లను అధిగమించి పట్టణ ప్రజలకు భరోసా కల్పించేందుకు షాద్నగర్ పోలీసులు మరింత గస్తీ పెంచడంతో పాటుగా ఎప్పటికప్పుడు దొంగలను గుర్తించి పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహం వుంటే ఉన్నతంగా రాణిస్తారు

### భారత మాజీ లెజెండ్రీ క్రికెటర్ కపిల్ దేవ్





శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 29) : శంషాబాద్ మండలం ముచింతల గ్రామంలోని జూపల్లి బాలమ్మ మెమోరియల్ మండల పరిషత్ హై స్కూల్ మైల్ స్టోన్ సెలబ్రేషన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత మాజీ క్రికెటర్ కపిల్ దేవ్, ఆర్టీసీ ఎండి సజ్జనార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కపిల్ దేవ్ మాట్లాడుతూ... పాఠశాల లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులు కేవలం మాతృభాష నే కాకుండా అంతర్జాతీయంగా ఉండే అన్ని భాషలు నేర్చుకోవడానికి ప్రయత్నించాలన్నారు విద్యార్థులు అన్ని భాషల్లో ప్రావీణ్యం ఉంటే ప్రపంచ స్థాయిలో జరిగే ఎలాంటి పోటీలోనైనా సునాయాసంగా విజయం సాధించవచ్చునని రుజువు చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు అలాగే క్రీడలో ప్రావీణ్యం పొందే విద్యార్థులకు తాను ఆర్థికంగా సహాయం అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. ఈ పాఠశాలను ప్రారంభించడానికి గత సంవత్సరం ముచింతలకు వచ్చినప్పుడు ఈ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకుంటారోన ని అనుకున్నానని కానీ ఇప్పుడు చూస్తే 800 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకుని పాఠశాలలో చేరడం తనకు చాలా చాలా సంతోషం కలిగించింది అన్నారు తన కృషి ఫౌండేషన్ తో పాటు జూపల్లి కుటుంబానికి చెందిన మై హోమ్స్ ఫౌండేషన్ వారు ముందుకు వచ్చి ఈ పాఠశాల ఏర్పాటుకు సహకరించడంతోపాటు అన్ని రకాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్య ప్రాప్తి ఎక్కువగా జరగడానికి తోడ్పడుతూ అందించడం ఎంతో ప్రశంసనీయమన్నా రు.దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లడానికి విద్య ఎంతో అవసరమని విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు ఎదగాలంటే విద్య ఎంతో అవసరం అని ఆ విద్యను ఈ పాఠశాలలో తప్పకుండా నేర్చుకుంటారని తాను పూర్తిగా విశ్వసిస్తున్నట్టు తెలిపారు .మీడియా కూడా తన పూర్తి సహకారం అందించి విద్యా ప్రాప్తి ఎక్కువగా జరిగేటట్లు తోడ్పడాలని ఆయన కోరారు ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తూ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పూర్తిస్థాయిలో ఉండేటట్లు ఉండేటట్లు చేయాలనికోరారు అనంతరం తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జన మాట్లాడుతూ మై హోమ్ గ్రూప్ ఋషిఫౌండేషన్ తో కలిసి ముచ్చింతల గ్రామంలో ఇంత మంచి పాఠశాలను ఏర్పాటు చేయడం చాలా ప్రశంసనీయ మని కొనియాడారు ఇంత పెద్ద ఎత్తున ఒక ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుచేసిన రామేశ్వరావు గారిని ఆయన సోదరుడు జగపతిరావు తో పాటు ఋషి ఫౌండేషన్ చైర్మన్ భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ల కృషి అనిరత సాధ్యమని ఆయన కొనియాడారు ఈ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం తరఫున కృషిచేసిన డీఈవో ఎంఈఓ లను కూడా ఆయన ప్రశంసించారు ఈరోజుల్లో ఇలాంటి పాఠశాల ముచింతల గ్రామంలో ఏర్పాటు కావడం ఈ పాఠశాలలో ఉండే సౌకర్యాలను చూసి శంషాబాద్ మండలం ఇతరాత్ర గ్రామాలలోని విద్యార్థులంతా పెద్ద సంఖ్యలో ఈ పాఠశాలలో చదువు నేర్చుకోవడానికి చేర చేరడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. అలాగే డిఆర్డీవో సైంటిస్ట్ సతీష్ రెడ్డి కూడా ఈ పాఠశాల విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థులకు రక్షణ రంగంలో ఇక్కడ తయారయ్యే యుద్ధ సామాగ్రి కోసం వివరిస్తూ డి ఆర్ డి ఎ ఏర్పాటు లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం తయారు చేయించిన యుద్ధ పరికరాలను తీసుకొని భారత సైనికులు ఇటీవల జరిగిన పాకిస్తాన్ యుద్ధంలో విజయం సాధించిన తీరు కోసం విద్యార్థులకు వివరించిన తీరు కూడా ఎంతో ప్రశంసనీయమన్నారు. వీరందరి ఆదర్శాలను నెరవేర్చడానికి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పట్టుదలతో విద్యాభ్యాసం చేసి ఈ పాఠశాలను జిల్లాలోని ఆదర్శ పాఠశాలగా చేయాలని ఆయన సూచిస్తూ తన వంతు సహాయంగా ముచింతల గ్రామానికి ఆర్టీసీ బస్సులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు సాధించడానికి తోడ్పడునందిస్తానని హామీ ఇచ్చారు. మై హోమ్ వైస్ చైర్మన్ జూపల్లి జగపతిరావు మాట్లాడుతూ పాఠశాల ఏర్పాటు జరగడం చేరిన విద్యార్థులంతా మంచిగా విద్యనుభ్యసించడం ఇతర ప్రాంతాల్లోని విద్యార్థులంతా ఈ పాఠశాలలో చేరడానికి ఉత్సాహం చూపుతూ అడ్మిషన్లు తీసుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమానికి వచ్చిన కపిల్ దేవ్ సజ్జనార్ తో పాటు ఇతర ప్రముఖులను పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కనీసం ఇద్దరు ముగ్గురు చొప్పున దత్తతకు తీసుకొని వారి విద్యాభ్యాసానికి ఖర్చులను స్కాలర్షిప్ చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారి తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడం ప్రజాప్రతినిధి లక్ష్యం, లక్షణం...



మొదటిపేజీ తరువాయి...

ప్రజా సమస్యలు, బాధలను అర్థం చేసుకొని ప్రజా పాలనను చేపట్టడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాల్లో చేపట్టని పనులన్నింటిని పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇంకా భవిష్యత్తులో అధిక నిధులను కేటాయిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డు లేని అర్హులైన పేదవారికి కార్డులను అందిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల కుటుంబాలకు గాను 95 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణాల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 మంజూరు చేస్తూ, ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుడికి 5 లక్షల చొప్పున దంగదును జమ చేయడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడికి వైద్య సదుపాయి నిమిత్తం ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయలను అందించడం జరుగుతుంది ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేందుకు వీలుగా 25 ఎకరాల్లో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి పాఠశాలలు భవిష్యత్తు తరాలకు ఎంతగానో దోదపడుతుందని, ప్రైవేటు పాఠశాలల కు దీటుగా విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం నిన్నేం తీసుకుందని ఆయన అన్నారు. జనాభాలో సగభాగమైన మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందజేయడం జరుగుతుందని, ఒక సంవత్సరంలోనే 21 వేల కోట్ల రుణాలను అందించిన ఘనత ప్రజాపాల ప్రభుత్వందని ఆయన తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయంగా మహిళలకు ఆర్టీసీల్లో బస్సులను అద్దెకివ్వడం, సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం మహిళలకు తోడ్పాటు అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రైతుల పక్షపాతిగా రైతుల బాధలను తెలుసుకున్న ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలతో ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. వసతి గృహాల్లో మెస్ చార్జీలను పెంచి నాణ్యమైన భోజనాన్ని అందించడంతో పాటు వసతి గృహాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. లో వోల్టేజ్ ని అధిగమించేందుకు గాను రాష్ట్రంలో అవసరానున్న ప్రాంతంలో విద్యుత్తు సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జనాభా ప్రాతిపదికన బహుజనుల రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వ తీర్మానాన్ని కేంద్రానికి సమర్పించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఆమోదం తెలుపుతుందని ఆశిస్తున్నామని మంత్రి అన్నారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ....తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు.

గత ముఖ్యమంత్రి పదేళ్ళలో ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేశారని, ఇప్పుడు దానికి నెలకు ఆరు వేల 500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. అప్పులకు వాయిదాలు, వడ్డీలు కడ్తూనే మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల లోపు కరంటు వాడుకునే పేదల కుటుంబాలకు ఉచిత కరంటు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంపు, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు మంజూరు ఇలా పేదలకు మేలు జరిగే పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇప్పటికే జిల్లాలో పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు కాగా పను లు వేగంగా జరుగుతున్నాయి. అదేవిధంగా కోట్ పల్లి ప్రాజెక్టు అభివృద్ధి కోసం 90 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయనీ అని తెలిపారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సంక్షేమ కార్యక్రమా లు పొందేం దుకు రేషన్ కార్డు ఎంతగానో దోదపడు తుంద న్నారు. రేషన్ కార్డులు ఉన్నవారికి సన్న రకం బియ్యం పొద్దు తారని, దీనివల్ల ఎంతమంది పేదలు లబ్ధి పొందుతారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి అరుడైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో 75 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు రుణమాఫీని చేయడం జరిగిందని ఆయ న తెలిపారు. వికారాబాద్ నుండి తాండూర్ వరకు 63 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణాలకు నాంది పల కడం జరిగిందని మంత్రి సందర్భంగా తెలిపారు.

ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం కొత్త రేషన్ కార్డులు పంపిణీ ఆయన తెలిపారు.

మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.వికారాబాద్ జిల్లాలో కొత్తగా 22,503 రేషన్ కార్డులు ఇస్తూ 71 వేల మందికి లబ్ధి చేకూర్చుడం జరుగుతుందన్నారు. తాండూర్ నియోజకవర్గం లో కొత్తగా 7,043 కార్డులు మంజూరు కాగా దీనితో 22,292 మందికి లబ్ధి చేకూరుతుంది.ఇలా బషీరాబాద్ లో 706, పెద్దెముల్‌లో 1939, తాండూరు మండలం మరియు మున్సిపల్ లో 3315,యాలాలలో 1083 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, డిసిసిబి చైర్మన్ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## తాండూరు ప్రాంతంలో ఉప ముఖ్యమంత్రి పర్యటనలో

# అడుగడుగున ఆటంకాలే....

మొదటిపేజీ తరువాయి...



ఉప ముఖ్యమంత్రి బట్టి వెంట ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డీ, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డీతో పాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్ పి, నారాయణ రెడ్డీ, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తాండూరు డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డీ, రూరల్ సీఐ నాగేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ముందుగా తాండూరు నుండి కొడంగల్ వైపు వెళ్లే కాగ్నా నది పైన బీజేపీ పార్టీ శ్రేణులు ఆందోళన కు, దిగి నిరసన చేపట్టి ఉప ముఖ్యమంత్రి బట్టి కన్వయ్ నీ అడ్డుకోబోయరు. బ్రిడ్జిపై పెద్ద రద్రం ఏర్పడి, రోడ్లు అస్తవ్యస్తంగా తయారైంది అని నిరసన చేపట్టడంతో పోలీస్‌లు జోక్యం చేసుకొని బీజేపీ శ్రేణులను పోలీస్ వాహనాలు ఎక్కించారు. దౌలపూర్ గ్రామం దగ్గర నిర్మించానున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపన కోసం వెళ్ళినప్పుడు బట్టి వాహనానికి రైతు లు అడ్డుపడ్డారు. తమకు చెప్పకుండానే, నష్టపరిహారం ఇవ్వకుండానే తమ భూముల్లోకి అధికారులు జోరబడి శీలపాలకలు కట్టించారు అని నిరసన చేపట్టారు, ఒక్క రైతు బట్టి వాహనానికి అడ్డుపడగా ఒక్క పోలీస్ అధికారి బలవంతంగా లకకెళ్ళాడం తో ఉప ముఖ్యమంత్రి వాహనం దిగి అధికారులపై కన్నెరా చేసి రైతు సమస్య లను ఓపికగా విన్నారు. వెంటనే వీరి సమస్య లు పరిస్కారం చేయాలి అని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. లొల్లిలో లొల్లిగా శంకుస్థాపన ల ప్రాంతంలో నీ బ్యానర్స్ పైన ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డీ ఫొటోస్ వెయ్యలేదు అని పట్నం గ్రూప్ నేతలు తీవ్ర ఆందోళన కు దిగారు. కొన్ని చోట్ల అధికారకాంగ్రెస్ పార్టీ నేతలు, పోలీస్ లు దురుసుగా ప్రవర్తించారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీ పర్యవేక్షణ లో అన్నీ ఏర్పాట్లు జరిగిన సరైన విదంగా ఏర్పాట్లు లేకపోవడం తోనే అటంకాలు ఏర్పడ్డాయి అని పలువురు చర్చించుకున్నారు. బట్టి పర్యటనలో మరో వింత జరిగింది అని చెప్పవచ్చు. జూంటి పల్లీ గ్రామంలో ఉన్న తన చిన్న నాటి స్నేహితుల ఇంటికి బట్టి వెళ్లారు. వారి ఇంటికి వెళ్ళడానికి ఎప్పటినుండో ప్రోగ్రాం ఉన్న ఇప్పుడు రావడానికి ప్రోగ్రాం పెట్టుకోవడం. పనిలో పనిగా వివిధ అభివృద్ధి కార్యక్రమా లు పెట్టుకున్నారు. బట్టి విక్రమార్క వారి ఫ్రెండ్స్ ఇంటికి వెళ్ళినప్పుడు ప్రభుత్వచీఫ్ విఫ్, ఎమ్మెల్యే. కూడా వెళ్లారు. బట్టి మాత్రం తన వెంట వచ్చిన వారిని బయట పెట్టి ఒక్కే ఒక్కడుగా తన ఫ్రెండ్స్, వారి కుటుంబ సభ్యులతో దాదాపుగా గంటన్నర పైగా చిన్నా నాటి జ్ఞాపకాలు, తదితర సంగతులు కుశలంగా మాట్లాడుకున్నారు ఎవరి నుండి డిస్ట్రబ్ కాకుండా ఫ్రెండ్స్‌తో గడపడం చాలా మంచి నిర్ణయం అని పలువురు అభినందించారు.

# ఉమ్మడి శామీర్ పేట మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు...



లక్ష్మాపూర్ గ్రామంలో పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

**శామీర్ పేట,మేజర్ న్యూస్, (జులై29)** ఉమ్మడి శామీర్ పేట మండల వ్యాప్తంగా నాగుల చవితి పండుగను మంగళ వారం ఘనం గా జరుపుకున్నారు.కాగా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూ ర్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాం గణంలోని పుట్టలో పాలు పోసి, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.మహిళలు, చిన్నారు లు పాల్గొన్నారు.

# చిగుళ్లపల్లి రమేష్ కుమార్ వర్సెస్ అర్ధ సుధాకర్ రెడ్డి

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 29):** వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డిల మధ్య ఉన్న విబేధాలు మరోసారి బయటపడ్డాయి. ఏకంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ముందే బూతులు తిట్టుకోవడంతో చర్చనీయాంశంగా మారింది. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ కొత్రెపల్లి పరిధి కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హాజరైనారు. ముందుగా కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటారు. అనంతరం రైతులకు ఫామ్ అయిల్ పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో స్టేజిపై స్పీకర్, మంత్రి, స్థానిక నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ కూడా ఉన్నారు. వీరిలో చిగుళ్లపల్లి రమేష్ కుమార్ కింద ఉన్న ఓ నాయకుడిని స్టేజీపైకి రావాలని సమాచారం ఇచ్చారు. అంతలోనే అర్ధ సుధాకర్ రెడ్డి పైకి లేచి స్టేజీ పైకి రమ్మనడానికి నువ్వెవ్వరయ్యా అంటూ ప్రశ్నించాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చెలరేగింది. నువ్వెంత అంటే నువ్వెంతా అంటూ బూతులు తిట్టుకున్నారు. అంతలోనే స్థానిక నాయకులు కలుగజేసుకొని గొడవను సద్దుమనిగించారు. అయితే గత కొంత కాలంగా వీరి మధ్య విబేధాలు కొనసాగుతున్నాయి. గతంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మంజుల రమేష్‌తో కూడా ప్రోటోకాల్ విషయంలో విబేధాలు చెలరేగిన విషయం అందరికి తెలిసిందే. పలు సమావేశాలలో ఒకరిపై ఒకరు దూషించుకున్న సంఘనలు కూడా ఉన్నాయి. అప్పటి నుండి వర్గ విబేధాలు అనేక సమావేశాలలో వెలుగు చూస్తున్నాయి. మరోసారి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ముందే గొడువ పడడంతో హాట్ టాఫిగా మారింది.



స్టేజీపై గొడవ పడుతున్న అర్ధ సుధాకర్ రెడ్డి, చిగుళ్లపల్లి రమేష్ కుమార్

**LOSS OF DOCUMENTS**

I, ETIKALA KRISHNAIAH s/o ETIKALA RAMAPPA, aged 62 years, Residing at H.No:8-51, Venkammaguda Village, Nandigama Mandal, Rangareddy Dist, Telangana State.

I was travailing on my Bike No.TS 07 HZ 2950, from Venkammaguda to Chegur Bus Stand Premises, I lost the Original land Document **No.7797/20I3,** as of now, it has not been recovered. If found please contact No. 9701805131

# సాంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 29 ): సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించి భవిష్యత్తు తరాలకు అందించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మేడిగడ్డ తండాలో నిర్వహించి శీత్లా వేడుకల్లో బాలాసింగ్. మాజీ ఎంపీపీ అనిత విజయ్. మంగ్లీ రాములు, రవీందర్ నాయక్, గ్రామస్తు లతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గిరిజనులు భక్తిశ్రద్ధలతో జరుపుకునె పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు. అనంతరం గిరిజన మహిళలు డప్పు వాయిద్యాలతో తండాలోని కూడళ్లలో తయారుచేసిన వంటకాల నైవేద్యాన్ని సీత్లాభవాని మాతకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏట జరుపుకునె వేడుకలో భాగమే ఈ సంవత్సరం వేడుకలు నిర్వహించినట్లు వారు చెప్పారు, ప్రతి ఒక్కరు ఆరోగ్యం ఉండాలని సకాలంలో వర్షాలు కురవాలని సీత్లాభవాని దేవతను వేడుకున్నట్లు వారు వివరించారు,పంటలు సమృద్ధిగా పండాలని,పాడి పశువులు క్షేమంగా ఉండాలని అ మాతకు పూజిస్తారని వివరించారు, ఊరేగింపులో యువతి యువకుల నృత్యాలు, ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో జగన్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సురేష్ నాయక్, తండావాసులు, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్




కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 29): ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఇంద్రకంటి రాకేష్ గౌడ్ అన్నారు.మంగళవారం మండలంలోని నేదునూరులో ఇంద్రకంటి రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత గుండె వైద్య శిభిరాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్‌లతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో ప్రజలు వైద్య శిభిరంలో వైద్య పరీక్షలు చేసుకుని మందులు తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య అందించడం అభినందనీయమని వారు ఆన్నారు. కార్యక్రమంలో మాజీ ఉసర్పంచ్ శ్రీనివాస్, ఏ.కుమార, ఎండి సలావుద్దీన్,అంకగల్ల దర్శన్, డి.రాములు, గడిగె రాములు గౌడ్, కాశమోని యాదగిరి, వరికుప్పల వెంకటేష్,ఆదిరాల సుధాకర్, సాయబాబ, ప్రవీణ్, శ్రీశైలం,డాక్లరు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన మాజీ ఎంపిపి, మాజీ కోఆప్షన్ సభ్యులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 29): మాడ్గుల మండలం కొత్త బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన అల్లం జోసఫ్ రెడ్డి దంపతుల కుమార్తే నిహారికరెడ్డి వివాహం ఇర్విన్ గ్రామపంచాయతి పరిధిలోని రెడ్డిపురం గ్రామానికి చెందిన వినోద్‌రెడ్డితో బుధవారం జరుగనుంది. ఈ మేరకు మంగళవారం కొత్త బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి మాడ్గుల మాజీ ఎంపిపి దుగ్గింపుడి మల్రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డిలు స్థానికులతో కలిసి వధువు నిహారికారెడ్డిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్ము నాగయ్య (స్కైలాబ్ ) ఏరువ బాల్‌రెడ్డి, అల్లం జోసఫ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాప్రభుత్వహయాంలో అర్హులందరికి కొత్త రేషన్‌కార్డులు

- గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు జారీచేయక సామాన్యులంతా అవస్థలు పడ్డారు
- ఎమ్మెల్యే కసిరెడ్డిచే నేడు మాడ్గుల రైతువేదికలో లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డుల పంపిణీ
- లబ్ధిదారులు, కాంగ్రెస్ శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలి
- వివరాలు వెల్లడించిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 29): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వహాయంలో ఒక్క కొత్త రేషన్‌కార్డు జారీ కాకపోవడంతో సామాన్యప్రజలంతా అవస్థలు పడ్డారని, నేడు ముఖ్యమంత్రి నుములు రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు అర్హులందరికి కొత్త రేషన్‌కార్డులు జారీచేస్తున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషనరెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరుచేసిన కొత్త రేషన్‌కార్డులను బుధవారం ఉదయం 9గంటలకు మాడ్గుల రైతువేదికలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈమేరకు మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 665మందికి కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులతో పాటు కుటుంబసభ్యుల చేర్పుతో జారీ అయిన 2333 కార్డులను ఎమ్మెల్యే కసిరెడ్డి పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి కోరారు.

# నాగుల పంచమి సందర్భంగా పుట్టలో పాలు పోసిన మాజీ కౌన్సిలర్ కె .ఉషారాణి



గండిపేట్ మేజర్ న్యూస్ (జులై 29) నాగుల పంచమి సందర్భంగా గండిపేట మండలంలోని నాగదేవత దేవాలయాల వద్ద మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు పుట్టలో పాలు పోసి తమ మొక్కలు చెల్లించుకోవడానికి బారులు తీరారు. నార్సింగి గ్రామం లోని నాగేంద్ర స్వామి దేవాలయంలో స్థానిక మహిళలతో కలిసి మాజీ కౌన్సిలర్ కె .ఉషారాణి నాగేంద్రుడికి పూజ కార్యక్రమాలు నిర్వహించి. పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



### గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 29): బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వక పోగా ఉన్నవాటిని రద్దు చేసిందని, గత 10 సంవత్సరాలలో పది లక్షలకు పైగా పాతకార్డులు రద్దు చేసి పేదలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 6 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని మాట్లాడడం హస్యాస్పదమని అన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇప్పటికే 5 లక్షల రేషన్ కార్డుల మంజూరు అయ్యాయని, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్య నారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మూల హన్మంత్ రెడ్డి, సబావత్ గణేష్ నాయక్, ఉండెల బాబురావు, ఎగ్గిడి కృష్ణ, మధుకర్ రెడ్డి, ఏకుల మహేందర్, సుధాకర్‌రెడ్డి, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధిలో నేతలు

◆ ఆలయంలో డిప్యూటీ సీఎంతో కలిసి మొక్కలు నాటిన ప్రభుత్వం చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ◆ దౌలాపూర్ చివరలో రూ.200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనానికి శంకుస్థాపన ◆ దేవాలయం అభివృద్ధిపై దేవాదాయ శాఖ అధికారులు ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులతో సమావేశం ◆ పోలీసుల నిర్లక్ష్యంతో అధికారులు,నేతలు అసహనం

యాలాల, మేజర్ న్యూస్:(జూలై 29) : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయం ఆవరణంలో డిప్యూటీ సీఎం ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి ఫారెస్ట్ అధికారులు మొక్కలు నాటారు జుంటుపల్లి గ్రామంలో తమ బాల్య మిత్రులు డాక్టర్ రవిందర్ రావు,శ్యాంసుందర్ రావు,రాఘవేందర్ రావు ఇంటికి ఆప్త మిత్రుడి చీఫ్ విప్



డిప్యూటీ సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే



వేద పండితుల ఆశీర్వాదం పొందుతున్న డిప్యూటీ సీఎం ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి చేరుకొని వారి ఆతిథ్యాన్ని ఆత్మీయతతో స్వీకరించిన బట్టి విక్రమార్క.యాలాల మండలం దౌలాపూర్ గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులతో కలిసి రూ.230 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనానికి శంకుస్థాపన, 6 విద్యుత్ సబ్ స్టేషన్ లకు శంకుస్థాపనలు చేశారు.50 రైతులకు ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేశారు,విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ఫోటోలు కనిపించలేదు.దీంతో పట్నం అభిమానులు విద్యుత్ అధికారుల తీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్,ఆర్యవైశ్య కార్పొరేషన్ చేర్మెన్ కల్వ సుజాత ఎస్పీ నారాయణ రెడ్డి,జిల్లా విద్యుత్, రెవిన్యూ,పౌరసరఫరాలు, మున్సిపల్,దేవాదాయ శాఖ అధికారులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు,పాల్గొన్నారు..



చిన్ననాటి స్నేహితులతో ప్రత్యేక సమావేశం



రైతులకు ట్రాన్స్ఫర్లు పంపిణీ చేసిన చేశారు



ఆలయంలో డిప్యూటీ సీఎం, మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో మొక్కలు నాటిన అధికారులు

# కుల్కచర్లలో విద్యావనరుల అభివృద్ధికై అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం

**విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 29):** కుల్కచర్ల మండలం కేంద్రంలోనీ విజయ చంద్ర ఫంక్షన్ హాల్‌లో పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, యువజన సంఘాల నాయకుడు గుండుమల నర్సింలు యువజన సంఘాల ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల అభివృద్ధికై అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, సింగల్ విండో చైర్మన్ కనకం మొగులయ్య, బిజెపి నాయకులు ఘనపూర్ వెంకటయ్య గౌడ్, కుల్కచర్ల మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి, జోగు వెంకటయ్య గౌడ్, డాక్టర్ జానకిరామ్, కర్రె భరత్, చంద్ర లింగం, అంతారం పడమటి అంజయ్య, గాదె మైపాల్ ముదిరాజ్, తదితరులు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ... మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్, నవోదయ స్కూల్, ఐటిఐ, వృత్తి విద్యా కోర్సులు వచ్చే విధంగా పార్టీలకతీతంగా అందరం కలిసి కృషి చేయాలన్నారు. సమగ్ర విద్య వనరులకై ఈ ప్రాంత అభివృద్ధికై అందరం కలిసి వచ్చే విధంగా కృషి చేద్దామని కొనియాడారు. మునుముందు కూడా ప్రభుత్వంతో ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే, మంత్రులకు ప్రభుత్వానికి కలిసి విద్యా వనరులు ఈ ప్రాంత అభివృద్ధికై నిధులు వచ్చే విధంగా కృషి చేద్దామని అన్నారు. యువత మద్యానికి దూరంగా ఉండే విధంగా అందరం కలిసి కృషి చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాయికిరణ్ గౌడ్, జేఏసీ నాయకులు గంగ్యా నాయక్, మలెకృష్ణయ్య, అంతారం మాజీ సర్పంచ్ మొగులయ్య, చంద్రయ్య మహేశ్వరం రాములు శ్రీశైలం, శివానందు, రాములు, వెంకటయ్య, బాలకృష్ణ, మహేష్, పెరుమల్ల వెంకటేష్, రాజ నాయక్, వినోద్, హరికృష్ణ ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మండల యువజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమాజంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు




సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## జాతీయ గీతంను సర్వసభ్య సమావేశంలో ఆలపించాలి – ఉప ముఖ్య మంత్రికి వినతి పత్రం అందచేత



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 29):** జాతీయ గీతంను మండల పరిషత్ సర్వసభ్య సమావేంతో పాటు గ్రామ పంచాయతి సమావేశంలో ఆలపించేల ఎజెండాల్లో పొందుపర్చిచేల చర్యలు తీసుకోవాలంటు మంగళవారం పెద్దేముల్ గ్రామానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు పెద్దేముల్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు విద్యాసాగర్(రిటైడ్ ఆర్మీ) మాజీ పట్వారి నరేందర్‌రెడ్డి, దేష్ముక్ నరేష్‌రెడ్డితో పాటు పలువురు వినతి పత్రం అందచేశారు. ఈ విషయాన్ని పలు సమావేశాలల్లో కూడ సంబందిత అధికారులకు తెలియచేయడం జరిగిందని విద్యాసాగర్ తెలియచేశారు.

## శామీర్‌పేట ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**శామీర్‌పేట, మేజర్ న్యూస్, (జూలై 29):** శామీర్‌పేటలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటీఐ)లోని ఏటీసీ అడ్వాన్స్‌డ్ సెంటర్‌లో 2025–26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ వి.లలిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పేర్కొన్న ప్రకారం, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ విర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్స్‌డ్ CNC మిషనింగ్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్స్ వంటి కోర్సుల్లో ప్రవేశానికి పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.



బి.లలిత, ప్రిన్సిపల్

ఆన్‌లైన్ దరఖాస్తు కోసం విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోగా www.iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు సమయంలో ఎస్ఎస్‌సి మెమో, నాలుగో తరగతి నుండి పదవ తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, మెయిల్ ఐడీ, ఫోన్ నంబర్, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో అవసరం ఉంటాయి.దరఖాస్తు చేసుకునే ముందు ఆధార్ కార్డ్‌లోని పేరు, పుట్టిన తేదీలు ఎస్ఎస్‌సి మెమోలో ఉన్న వివరాలకు సరిపోయేలా చూసుకోవాలని, దరఖాస్తు సమయంలో రూ.100 ఆన్‌లైన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ లలిత తెలిపారు.

## తాండూరులో 21 మంది బీజేపీ శ్రేణులపై కేసు నమోదు

● యాలాల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు

● బీజేపీ శ్రేణులకు కొడంగల్ స్టేషన్‌కు తరలించిన వైనం

**తాండూరు మేజర్ న్యూస్ (జూలై 29):** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం తాండూరు కొడంగల్ మార్గంలో గల కాగ్నా నది బ్రిడ్జిపై మంగళవారం నాడు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టీ విక్రమార్క కాన్వాయిని అడ్డుకున్నారన్న నేపథ్యంలో తాండూరు యాలాల మండలాలకు చెందిన 21 మంది బీజేపీ శ్రేణులపై యాలాల పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు.కేసుల్లో ఇరుకున్న వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.సాయంత్రం పూట వీరిని స్టేషన్ బేలు పై విడుదల చేశారు.ఇందుకు సంబంధించి తాండూరు సూర్య ప్రతినిధి,తాండూరు రూరల్ సీఐ నగేష్ ను మంగళవారం రాత్రి సమయంలో సంప్రదించగా బీజేపీ శ్రేణులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు కేసును నమోదు చేసినట్లు తెలిపారు.సీసీ ఫుటేజీలను పరిశీలించి మరికొందరిపై కేసు నమోదు చేస్తామని ఆయన వెల్లడించారు.



బట్టి విక్రమార్క కాన్వాయిని అడ్డుకుంటున్న దృశ్యం.

## నివాసాల మధ్యలో మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయవద్దని ఎమ్మెల్యేకు వినతి





గండిపేట్ మేజర్ న్యూస్ ( జులై 29)నివాసాల మధ్యలో మురుగనీటి శుద్ధి కేంద్రాన్ని (ఎస్.టి.పి ) ఏర్పాటు చేయొద్దని మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రాన్ని అందజేసిన గంధం గూడ పరిసర కాలనీవాసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడా ప్రాంతానికి చెందిన కేకే నగర్ ఫేస్ 2, బృందావన్ కాలనీ, విగ్నేశ్వర కాలనీ, దత్తాత్రేయ కాలనీ రంగారెడ్డి కాలనీ ల మధ్యలో మురుగు నీటి శుద్ధి కేంద్రం (ఎస్.టి.పి) నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి ప్రతి పత్రాన్ని అందజేశామన్నారు. నివాస ప్రాంతాల మధ్య శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల వాతావరణ కాలుష్యం తోపాటు శబ్ద కాలుష్యం దుర్వాసన వెదజల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎస్ టి పి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉండే చిన్నారులు వృద్ధుల కు శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారికి ఇది ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజుల క్రితం ఇదే సమస్యపై కాలనీవాసులు అందరూ కలిసి ఎమ్మెల్యే ను కలవగా ఆయన వారి ఆవేదనను అర్థం చేసుకొని . సంబంధిత అధికారులతో ఈ అంశాన్ని సమీక్షించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి, యామని జంగయ్య, వినయ్ రెడ్డి, హరీష్ గౌడ్, రాంప్రసాద్, ఆరే శ్రీనివాస్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను గుర్తించి చర్యలు తీసుకోండి

### టిడబ్ల్యూజేఎఎఫ్ ఆద్వర్యంలో ఏసిపిని కలసిన జర్నలిస్టులు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 29): షాద్‌నగర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వాహనాన్ని అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన ఘటనలో త్వరిత గతిన నిందితులను గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరే షన్ ఆద్వర్యంలో జర్నలిస్టులు స్థానిక ఏసిపి లక్ష్మినారాయణను కలసి వినతి ప్రత్రం సమర్పించారు. మంగళవారం టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అద్యక్ష, కార్యద ర్శులు రాఘవేందర్ గౌడ్, నరేశ్‌ల ఆద్వర్యంలో పలువురు జర్నలిస్టులు జరిగిన సంఘటన గురించి వివరించారు. జర్నలిస్ట్ కేపి కారు ధ్వంసం విషయంలో షాద్‌నగర్ నియోజకవర్గంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, జర్నలిస్టు సంఘాలు స్పందిస్తున్న నేపథ్యంలో ప్రజల అనుమానాలను నివృత్తి చేసే విదంగా నిందితులను గుర్తించి తెలియజేయాలని కోరారు. మీడియాను టార్గెట్‌గా చేసుకుని జరిగిన దాడిగా అందరూ బావిస్తున్నందున దాడికి కారణమైన వారిపై చర్య తీసుకుని మీడియా స్వేచ్చను కాపాడాలని కోరారు. అదేవిదంగా షాద్‌న గర్ పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీలో ఇటీవల ఓ పాత్రికేయుడి ఇంటిలో రాత్రి సమయంలో దొంగ చొరబడి ఇంట్లో ఉన్న బట్టలను, వస్తువులను దగ్దం చేయడంతో పాటు ఏకంగా ఆమ్లెట్ వేసుకుని తిన్నాడనే విషయాన్ని ఏసిపి దృష్టికి తీసుకువెల్లారు.

విచారణ జరుగుతుంది..న్యాయం చేస్తాం..

జర్నలిస్ట్ వాహనంపై జరిగిన దాడి కేసు విచారణలో ఉందని త్వరలో వాస్తవాలను వెల్లడిస్తామని ఏసిపి లక్ష్మినారాయణ జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. మీడియాపై దాడులు జరగకుండా పోలీసులు రక్షణ కల్పిస్తారని ఇందులో ఎలాంటి సందేహం ఉండదని స్పష్టం చేశారు. పూర్తి విచారణలో ఎవరు దాడికి పాల్పడ్డారు, ఎవరు ప్రోత్సహించారనే విషయాలు అన్నీ బయటకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సంజీవ్‌కుమార్, లక్కాకుల రమేశ్, మన్సూర్‌అలీఖాన్, నర్సింహ్మ రెడ్డి, మోయిజ్ మహాటివి, ప్రైమ్ నైన్ ఆంజనేయులు, మశ్చందర్, మోయిజ్, ఇక్బాల్, కాలేద్, హర్షద్, ఆర్టీవి సాయినాథ్ రెడ్డి, రాజ్ న్యూస్ రాకేశ్, బైరమోని మహేశ్, నిఘా కృష్ణ, ఎస్‌బి బాలు, రవి, మల్లేష్, దిర్శన ం శంకర్,శ్రీహరి రాజు, గిరిబాబు, బూర్గుల రమేశ్, జగన్, కలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో 130 మెట్రిక్ టన్నుల యూరియా

**మరో 50 టన్నుల యూరియా బుధవారం సింగిల్‌విండోకు చేరుకుంటుంది ▶▶ డీలర్లు యూరియాను అధికధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు ▶▶ రైతులు యూరియా కొరకు ఆందోళన చెందవద్దు : మాడ్గుల ఏఓ అరుణకుమారి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 29):మండల రైతులందరి అవసరాల మేరకు ఆధీకృత డీలర్లు, సింగిల్‌విండో లో 130 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు మాడ్గుల మండలం వ్యవసాయాధికారిణి అరుణకుమారి తెలిపారు. యూరియా కొరకు రైతులెవరు ఆందోళన చెందవద్దని, యూరియా కొరత ఉన్నట్లు జరుగుతున్న ప్రచారాలను రైతులు నమ్మకుండ వ్యవసాయశాఖచే అనుమతిపొందిన ఆధీకృత డీలర్ షాపుల్లో గాని మాడ్గుల సింగిల్‌విండో కార్యాలయంలో గాని సంప్రదించి యూరియా కొనుగోలు చేయాలని ఆమె సూచించారు. ఈమేరకు మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆధీకృత డీలర్‌షాపుల్లో యూరియా నిల్వలను మంగళవారం ఏఓ పరిశీలించారు. ఈ సందర్భంగా మాడ్గులలోని మన గ్రోమోర్ సెంటర్‌తో పాటు ఇర్విన్ శ్రీనివాస ట్రేడర్స్, సూర్య అగ్రి షాప్‌లలో యూరియా నిల్వలను ఆమె పరిశీలించి మండలంలోని అన్ని షాపులలో కలిపి 130 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మాడ్గుల సింగిల్‌విండో, ఆగ్రో రైతు సేవ కేంద్రంకు కు ఇంకను 50 టన్నుల యూరియా బుధవారం చేరుకుంటుందని ఏఓ వివరించారు. రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, డీలర్లు ఎవరైనా యూరియాను ఎక్కువ ధరలకు అమ్మినట్లయితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి గాని, తనకు గాని సమాచారం ఇస్తే అట్టి డీలర్లపై కఠినచర్యలు చేపట్టడం జరుగుతుందని ఏ.ఓ అరుణకుమారి తెలిపారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జులై 29 ): రమణా రెడ్డి నాయనమ్మ ఇటిక్యాల మాణిక్యమ్మ మంగళవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్ లోని వారి నివాసంలో ఆమె మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట టిపిసిసి సభ్యులు శ్రీనివాస గౌడ్, గుర్రం కేశవులు, ఆనంద్, యాదిలాల్, మధు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## గూడూరు శ్రీనివాస్‌ను చేనేత కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించాలి

### చేనేత విభాగం తరపున తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ నటరాజన్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 29):చేనేత కార్పొరేషన్ చైర్మన్ గా గూడూరు శ్రీనివాస్ ను నియమించాలని మంగళవారం రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ చేనేత విభాగం తరపున తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, భగవాన్, నరసింహారావు, అంకం శ్రీనివాస్, భోగ జగదీష్, పరమేశ్వర్, నరేందర్, వెంకటేశ్వర్లు, కర్ణాకర్, రాందాస్, పరమేష్, సదానందం, శ్రీనివాస్, నారాయణ, చేనేత విభాగం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ జూలై 29): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చందిన బండ యాదయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి స్థానికులతో కలిసి యాదయ్య మృతదేహానికి పూలమాల వసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను ఓదార్చి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించినవారిలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ వెంట గ్రామస్థులు కొత్త మల్లయ్య, మట్ట శ్రీను, జంగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జనిగెల దుర్గా ప్రసాద్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు రఘు గుప్త పుట్టినరోజు వేడుకలు



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూలై 30) చేవెళ్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మలిపెద్ది వెంకటేశం గుప్త ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉడుత రఘుగుప్త పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా జరిపారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులంతా ఐక్యమత్యంగా ఉండాలని, ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు రమేష్ గుప్త, వీరేందర్ గుప్త, నాయకులు పవన్, జయ సింహా రెడ్డి, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# పాదయాత్ర, శ్రమదానం విజయవంతం చేయాలి

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మోహన్ రెడ్డి

**పరిగి. మేజర్ న్యూస్ (జూలై 29):** ఈ నెల 31 వ తేదీన పరిగి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఎన్నో సత్యాగ్రహాలు దీక్షలు, ఉద్యమాలు చేసిన కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని ప్రజలకి తెలియజేయాలని ఉద్దేశంతో పరిగి నియోజకవర్గంలో ఈ నెల 31 గురువారం నాడు సాయంత్రం 5:00 గంటలకు పరిగి మండలం రంగాపూర్ గ్రామం నుండి పరిగి పట్టణం వరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,జిల్లాకు చెందిన ఇంచార్జ్ మంత్రులు, ఎమ్మెల్సీలు,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,సీనియర్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకొని భారత రాజ్యాంగాన్ని చులకన చేస్తున్న బిజెపికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. బీసీలకు స్థానికసంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఇచ్చిన హామీకి తాము కట్టుబడి ఉన్నామని బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతోనే బిజెపి ప్రభుత్వంపై పోరాటంలో ఆగస్టు 5.6.7 తేదీలలో తెలంగాణ సీఎం సహా మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి "ఛలో ఢిల్లీ" కార్యక్రమం పిలుపునివ్వడం జరిగిందన్నారు. గతంలో పరిగి నియోజకవర్గానికి కేంద్ర మంత్రుల ను, ముఖ్యమంత్రులను తీసుకురావడం జరిగిందని తెలిపారు.పరిగి నియోజకవర్గంలో ప్రారంభమయ్యే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు,పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్, దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,పూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేంద్ర ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అనెం ఆంజనేయులు,రాజ పుల్లారెడ్డి, రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాద య్య, గోపాల్,తౌరియా నాయక్, అయూబ్, మహిపాల్,ఆనంద్, నాగవర్ధన్, జగన్ రామకృష్ణారెడ్డి, పెంటన్న,అక్బర్,షోయబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.

**పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర రూట్ మ్యాప్...**

31వ సాయంత్రం 5 గంటలకు పరిగి మండలం రంగాపూర్ నుండి పరిగి పట్టణంలోని బహార్ పేట్ నుండి పోస్ట్ ఆఫీస్ మీదుగా వెళ్లి మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించి అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి పాదయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మరుసటి రోజు ఆగస్టు 01 వ తేదీ రోజు ఉదయం 7 గంటలకు పరిగి మున్సిపల్ లోని తుంకులగడ్డలో నూతనంగా నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటుతారు.

అనంతరం ఉదయం 10 గంటలకు పరిగి పట్టణంలోని ఎస్ గార్డెన్ లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు.

# 24 గంటలు పెద్దేముల్ పీహెచ్‌సీలో సేవలు అందేంల రాష్ట్రానికి నివేధిక పంపిస్తా...

- ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి
- సీజన్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి
- మంబాపూర్ రెసిడేన్సియల్, చైతన్యనగర్‌గ్రామాన్ని తనికి
- పెద్దేముల్ పీహెచ్‌సీలో రికార్డులు, ప్రయేగశాల, ఫార్మసి, ప్రసవ గదిని పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి



డీఎంహెచ్‌కు సన్మానం చేస్తున్న పెద్దేముల్ వైద్య సిబ్బంది.

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 29):**

పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు వైద్య సేవలు అందేల రాష్ట్రానికి నివేధిక పంపుతానని వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) లలితాదేవి అన్నారు.మంగళవారం పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి రికార్డులు ,ప్రయేగశాల , ఫార్మసి, ప్రసవ గదిని పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో పలు రకాల మొక్కలు నాటారు. మంబాపూర్ రెసిడెన్సియల్ పాఠశాల, కందనెల్లి సబ్ సెంటర్‌ను తనికి చేశారు. చైతన్యనగర్ గ్రామాన్ని సందర్శించారు. ఆనంతరం డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిచడమే లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలీతాదేవి వైద్యులకు తెలియచేశారు.ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సీజన్ వ్యాదులు ప్రబలే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోగులకు అందుబాటుల్లో ఉంటు సత్వర సేవలు అందిచాలని ఆదేశించారు.పెద్దేముల్ మండలంలో ప్రాథమిక ఆరోగ్యంలో జనాభాకు దగ్గట్లుగా పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను 24గంటల పాటు వైద్యులు ఉండేల కృషి చేస్తానన్నారు. గతంలో 24 గంటలు వైద్య సేవలతో పాటు కుటుంబ నియంత్రణ ఇక్కడనే జరిగేద న్న విషయాన్ని పెద్దేముల్ డాక్టర్ బుచ్చిబాబు గుర్తు చేయగా తప్పకుండా మారు మూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేల చర్యలు తీసుకుంటాన న్నారు. వైద్య సిబ్బంది సవ ు య ు పాల న త ప్ప క ు ం డా పాటించాలని, పాటించకపోతే, విధులకు ఇష్టం వచ్చినట్లు రావడం, వెళ్లడం చేస్తే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలకు సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందచేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చె రోగులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలియచేశారు. వారితో పాటు పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ స్వేత, డాక్టర్ ప్రమేద్, సుప్రవైజర్ పుప్పలత, ఫార్మసి పల్లవి, వైద్య సిబ్బంది స్వప్న, శీరిష, రాజమ్మ, సమాదాన, సంతోష్, నర్సుబాయి, విజయతో పాటు తదితరులు పాల్గోన్నారు.



మంబాపూర్ రెసిడెన్సియల్ పాఠశాలను తనికి చేస్తున్న డీఎంహెచ్‌ఓ



పెద్దేముల్ పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా వైద్యాధికారి

# సన్న వడ్ల బోనస్ చెల్లించాలి

- సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి



**దోమ, మేజర్‌న్యూస్ (జులై 29):** రైతులకు సన్న వడ్ల బోనస్ డబ్బులు చెల్లించాలని దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గత రబి సీజన్లో రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని సేకరించేందుకుదోమ మండల పరిధిలోని మోత్కూర్, దిర్సంపల్లి, గ్రామాల్లో పిఏసిఎస్,ఐకేపీ సంస్థ ల నిర్వాహణలో ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా మండల వ్యాప్తంగా రైతులు ముప్పై నాలుగు వేల బ్యాగు లకు పైగా సన్న రకం ధాన్యం విక్రయించారాని అందుకు క్వింటాలు సన్న రకానికి ఐదు వందల రూపాయల బోనస్ రైతులకు నేటికీ అందలేదు అని రాజిరెడ్డి తెలిపారు. మళ్ళీ ఖరీఫ్ సీజన్ లో పెట్టుబడి అవసరం ఉంటుంది కనుక పనులు దగ్గర పడుతున్న బోనస్ డబ్బులు రాక రైతులు ఎదురు చూస్తున్నారు అని బోనస్ డబ్బులు రిలీజ్ చేయాలనీ రాజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మండల వ్యాప్తంగా రెండు కేంద్రాల ద్వారా పద మూడు వేల ఆరు వందల క్వింటల్లకు పైగా సన్న ధాన్యం బోనస్ దాదాపు డెబ్భై లక్షల రూపాయల వరకు రైతులకు అందాల్సి ఉందన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

- కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్



**దోమ, మేజర్‌న్యూస్ (జులై 29):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దోర్నాల్ పల్లి గ్రామస్తులైన సత్యనారాయణ రెడ్డికి రూ. 20000 వేల రూపాయలు, మంగలి హరి చరణ్‌కు రూ. 54000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి సహకారంతో దోర్నాల్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, పట్లోళ్ల నాగేందర్ రెడ్డి , పట్లోళ్ల వెంకటరెడ్డి, దామోదర్ రెడ్డి, హరిజన వెంకన్న, ఉప్పరి మొగులయ్య, గోపాల్, బచ్చలి కృష్ణయ్య, పాల్గొన్నారు.

# ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలి

- పిలుపును ఇచ్చిన దోమ మండల బీజేపీ అధ్యక్షుడు బొంగు మల్లేశం



**దోమ, మేజర్‌న్యూస్ (జులై 29):**
దోమ మండల ఎన్నికల కార్యాచరణలో భాగంగా దోమమండలంలో అయినపూర్ గ్రామంలో నిర్వహించిన మండల కార్యశాల కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొంగు మల్లేశం మాట్లాడతూ ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలని పిలుపుని ఇచ్చారు. ఇందులో భాగంగా మండల ఇంచార్జ్ పెంటయ్య గుప్తా, మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలతో మమేకైమై ఉండి కుటుంబ సభ్యుల కలిసిపోవాలి అని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు గిరిగంటి కేశవులు మాట్లాడుతు వచ్చే ఎన్నికలు మనకు ఎంతో ముఖ్యని కార్యకర్తలు నాయకులుగా ప్రజా ప్రతినిధులుగా అయ్యే అవకాశం ఉందని ఉన్న అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు సీత్వ బలరాజ్, శేరి రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు దోమ నర్సిములు, ప్యాట అశోక్,ఉపాధ్యక్షులు బోయిని బాబు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...



- కేవీపీఎస్,దళిత,ప్రజాసంఘాలు
- ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క శంకుస్థాపన చేసిన శిలాపాలకం ముందు కెవిపిఎస్, ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన

**యాలాల మేజర్ న్యూస్:(జూలై 29)** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేసిన స్థలంలో రైతులకు సమాచారం ఇవ్వకుండా శంకుస్థాపన చేయడంతో రైతులు నిరసన వ్యక్తం చేశారు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప మాట్లాడుతూ.....చెన్నారం గ్రామానికి చెందిన తాల్రపల్లి అశోక్,సర్వే నంబర్ 73, విస్తీర్ణం 1:20 గుంటల భూమి, కొనిగిరి చంద్రప్ప,కొనేగేరి మాదిరప్ప,దౌలపూర్ రెవిన్యూ గ్రామంలో సర్వే నంబర్ 73/5/3 విస్తీర్ణం రెండెకరాలు భూమి ని ప్రభుత్వం గత 50 సంవత్సరాల క్రితం నుండి దళిత కుటుంబాలకు సాగు చేసుకుని జీవించడానికి రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వడం జరిగింది.ఈ భూమిలో కనీసం రైతులకు సమాచారం ఇవ్వకుండా స్థానిక ఎమ్మార్వో జెసిబిల సాయంతో తవ్వి శిలాఫలకం కట్టించడం జరిగింది.దళిత రైతులకు సమాచారం ఇవ్వకుండా శిలాఫలకం కట్టించి భూమిని గుంజుకోవాలని చూస్తున్న తహసిల్దార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.2013 భూసేకరణ చట్టం ప్రకారంగా భూమికి భూమి ఇవ్వాలని అదేవిధంగా ఎకరానికి రైతుకు 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రైతులందరిని సమీకరించి యాలాల ఎమ్మార్వో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా,నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోనగిరి వెంకటమ్మ,కోనేగేరి రాములమ్మ,కోనేగేరి చంద్రప్ప, కోనేగేరి మాధరప్ప, కోనేగేరి సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలు వైద్య సేవలు అందించే కేంద్రాల్లో మౌలిక వసతులు పెంచాలి : కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

## కీసర పిహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర, మేజర్ న్యూస్ (జూలై 29):**
24 గంటల వైద్య సేవలు అందించే పిహెచ్సీ కేంద్రాల్లో మౌలిక వసతులు మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పేర్కొన్నారు. మంగళవారం కీసర మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరీ, ఆర్డీవో ఉపేందర్ రెడ్డి లతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్‌తో మాట్లాడిన కలెక్టర్, రోజుకు ఎన్ని ఓపి కేసులు వస్తున్నాయో, ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయో తెలుసుకున్నారు. అలాగే వ్యాక్సినేషన్ రోజుకు ఎంతమందికి వేస్తున్నారన్న విషయాన్ని అడిగి వివరాలు సేకరించారు. ఈ పిహెచ్సీ పరిధిలో ఉన్న సబ్‌సెంటర్ల వివరాలు కూడా తెలుసుకున్నారు.

ఆసుపత్రిలోని ల్యాబ్, మెడిసిన్ రూమ్, పరిసరాల పరిశుభ్రతను,నీటి సదుపాయం,మరుగు దొడ్లు తదితర కనీస అవసరాలను పరిశీలించిన కలెక్టర్, వర్షపు నీటి ప్రభావంతో గోడలపై నిమ్ము రావడం వంటి అంశాలను గుర్తించారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు తగిన విధంగా పంపించాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. అనంతరం ప్రక్కనే ఉన్న జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని కీసర ఆర్డీవో కంచర్ల వెంకట ఉపేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో కీసర ఎమ్మార్వో అశోక్ కుమార్, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి, పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ మనూజ రెడ్డి, ఆసుపత్రి,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



పిహెచ్సీలో మౌలిక అవసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ మను చౌదరీ



# మోడల్ స్కూల్‌లలో నాణ్యమైన విద్య

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి



మోడల్ స్కూల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ

**కందుకూరు, మేజర్‌న్యూస్( జూలై 29):** గ్రామీణ ప్రాంతాలలో ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందించడంలో ముందజలో ఉన్నయని ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో నేదునూరు మోడల్ స్కూల్ నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీ 2020 ఐదవ వార్షికోత్సవ సందర్భంగా జిల్లాలో కందుకూరు ఆదర్శ పాఠశాల పీఎం శ్రీ స్కూల్ విభాగంలో త్తుమ పాఠశాలగా ఎంపిక కావడం జరిగింది. దీనిలో భాగంగా మంగళవారం వేడుకల్లో పురస్కరించుకుని పీఎం శ్రీ శిలాఫలాకాన్ని ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.మోడల్ స్కూల్స్ కళాశాలల ఏడి శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రిన్సిపల్ విష్ణుప్రియ పాఠశాల లక్ష్యాలు, ప్రగతిని నివేదించారు. డిల్లీ జరుగుతున్న ఐదు సంవత్సరాల అఖిల భారతీయ సమాగ్ర కార్యక్రమాన్ని విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా బిగ్ స్క్రీన్‌లో ప్రత్యక్షంగా వీక్షించారు. కార్యక్రమంలో డీడీ దుర్గ ప్రసాద్,జిల్లా ఏఎంవో జయచంద్ర, ఎంఈవో నర్సింహులు,ఏఏపీ చైర్మన్ శివలీల, స్థానికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పీకర్ ఆహ్వానం మేరకు... వికారాబాద్ క్యాంప్ కార్యాలయానికి డిప్యూటీ సీఎం, మంత్రి...



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్(జూలై29):** తాండూరు నియోజకవర్గంలో పర్యటన ముగించుకుని తిరిగి హైదరాబాద్ వెళ్తూ శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆహ్వానం మేరకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు వికారాబాద్ క్యాంపు కార్యాలయంలో కాసేపు ఆగి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.

## రిలయన్స్ కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్: షేర్ సింగ్ యోగి



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 29):** జల్ పల్లి మున్సిపాలిటీ రిలయన్స్ కాలనీలో దోమల నివారణకు మున్సిపల్ సిబ్బందితో కలిసి ఫాగింగ్ చేపట్టడం జరిగిందని షేర్ సింగ్ యోగి తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రిలయన్స్ కాలనీ లో రోడ్లపై నీరు నిలువ ఉండి దోమలు వృద్ధి చెంది విలయతాండవం చేస్తున్నాయన్నారు. దోమల ద్వారా డెంగి, మలేరియా లాంటి వ్యాధులు సోకే ప్రమాదం పొంచి ఉన్నందున మున్సిపల్ అధికారులతో మాట్లాడి రిలయన్స్ కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టినట్లు షేర్ సింగ్ యోగి తెలిపారు.

## శివాలయ అభివృద్ధికి డిసిసి అధికార ప్రతినిధి రూ.2లక్షల విరాళం



ఆలయ అభివృద్ధికి విరాళం అందజేస్తున్న డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి

**కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 29):**
కడ్తాల్ మండల కేంద్రంలోని శివాలయ అభివృద్ధికి తన తల్లిదండ్రులు దివంగత గూడురు పుష్పమ్మ, నారాయణరెడ్డిల స్మారకార్థం కడ్తాల్ మాజీ ఎంపిటిసి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి 2లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈమేరకు మంగళవారం శివాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి 2లక్షల రూపాయల విరాళాన్ని ఆలయకమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

తన తల్లిదండ్రుల స్మారకార్థం, భక్తుల సౌకర్యార్థం శివాలయ అభివృద్ధికి తనవంతుగా విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంఘం అధ్యక్షులు చాట్ల సర్వేశ్వర్, ఆలయకమిటి సభ్యులు గంజి అంజయ్య, మల్లికార్జున్, ఆలయ పూజారి రామశర్మ,, నాయకులు చేగూరు వెంకటేష్, కందికంటి వెంకటయ్య గౌడ్, గంజి యాదయ్య, నేతి మల్లప్ప, చాట్ల మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుదారి పట్టించిన స్కాన్ నివేదికపై మహిళ ఫిర్యాదు




చక్రిపురంలోని.. సమీక్ష డైగ్నోస్టిక్స్ అండ్ పాలీ క్లినిక్ సెంటర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, జూలై 29:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపల్ ప్రాంతానికి చెందిన యువతి చిలుక సంజన (వయసు: 21) తాను తప్పుడు వైద్య నివేదిక వల్ల మానసికంగా, ఆర్థికంగా నష్టపోయానంటూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు.

సమీక్ష డైగ్నోస్టిక్ సెంటర్ చక్రిపురం కుశాయి గూడకు చెందిన డాక్టర్ కె. జ్యోతి సూచన మేరకు జూన్ 22న సమీక్ష దయాగ్నోస్టిక్ సెంటర్ వద్ద అల్ట్రాసౌండ్ స్కాన్ చేయించగా, కుడి మూత్రపిండంలో 4 మిల్లీమీటర్ల రాయి (Calculus) ఉందని నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. దీంతో భయానికి గురైన ఆమె చికిత్స తీసుకోవడానికి సిద్ధమయ్యారు.

అయితే జూలై 6న ప్రసాద్ స్కానింగ్ సెంటర్‌లో మళ్లీ స్కాన్ చేయించగా, కిడ్నీలో ఎలాంటి రాయి లేదని స్పష్టమైంది. అంతేకాక, జూలై 23న విజయ దయాగ్నోస్టిక్ సెంటర్ వద్ద మూడోసారి నిర్వహించిన స్కాన్‌లో కూడా రెండు మూత్రపిండాలు పరిమాణం, ఆకారం, ఎకో ప్యాటర్న్ పరంగా పూర్తిగా నార్మల్‌గా ఉన్నాయని తేలింది.

ఈ నేపథ్యంలో సమీక్ష దయాగ్నోస్టిక్ సెంటర్ ఇచ్చిన మొదటి నివేదిక తప్పుడు సమాచారంతో మోసానికి పాల్పడిందని, డాక్టర్ కె. జ్యోతి మరియు సంబంధిత వైద్య సిబ్బంది ఈ తప్పుడు నివేదికను ఆధారంగా చేసుకుని అనవసర వైద్య సేవలు సూచిస్తూ ఆర్థికంగా మోసం చేయాలని యత్నించారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇది క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం – 2010, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ రెగ్యులేషన్స్, మరియు భారతీయ న్యాయ సంహిత (IPC)లోని మోసం, కుట్రకు

**● సమీక్ష దయాగ్నోస్టిక్ సెంటర్, డాక్టర్ కె.జ్యోతిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలి విజ్ఞప్తి**

సంబంధించిన విభాగాలకు లోబడి శిక్షార్హమైన నేరంగా పరిగణించవచ్చని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.

అలాగే, సమీక్ష దయాగ్నోస్టిక్ నివేదికల్లో Conditions of Reporting పేరుతో పొందుపరిచిన డిస్క్లెయిమర్‌లు తాము ఇచ్చిన నివేదికల కోసం ఏ బాధ్యతను వహించమని తెల్పడం ద్వారా రోగులను తప్పుదారి పట్టిస్తున్నారని, ఇది రోగుల హక్కులకు వ్యతిరేకమని పేర్కొన్నారు.

**బాధితురాలి విజ్ఞప్తి:**

– తక్షణంగా విచారణ చేపట్టాలి
– తప్పుడు నివేదిక వెనుక ఉన్న ఉద్దేశాన్ని బయటపెట్టాలి
– బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
– ఇలాంటి మోసాలు పునరావృతం కాకుండా కఠిన నియంత్రణ చర్యలు తీసుకోవాలి

ఫిర్యాదుతో పాటు మూడు స్కానింగ్ సెంటర్ల నివేదికలు, డిస్క్లెయిమర్ పత్రం తదితర ఆధారాలను జతచేసినట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంపై తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్‌కు కూడా ప్రతులు పంపినట్లు తెలిపారు.

# క్రీడలతోనే యువతకు ఉత్తమ భవితవ్యం

**● ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి**
**● ఘనంగా హకీంపేట్‌లో అథ్లెటిక్స్ పోటీలు**



**షామిర్ పేట,మేజర్ న్యూస్ (జూలై 29):** తెలంగాణ రాష్ట్ర హకీంపేట్ క్రీడా పాఠశాలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు మంగళవారం ఉదయం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... "యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలంటే క్రీడలను అలవర్చుకోవడం అత్యవసరం. విద్యతో పాటు క్రీడలు సమానంగా అభివృద్ధికి దోహదపడతాయి. విద్యార్థిదశ నుంచే శారీరక శిక్షణను పొందడం వారి భవిష్యత్తుకు బలమైన బూనుగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.

ఈ అథ్లెటిక్స్ పోటీల్లో అండర్–8, 10, 12, 14, 16, 18, 20, మెన్ & ఉమెన్ విభాగాల్లో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ మాట్లాడుతూ,... "వచ్చే నెల 3, 4 తేదీల్లో హనుమకొండలో జరిగే 14వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మేడ్చల్ జిల్లా తరఫున ఉత్తమ ప్రతిభ కనబర్చిన 40 మందిని ఎంపిక చేశాం. అలాగే జూలై 7న జనగామలో నిర్వహించనున్న జావెలిన్ త్రో పోటీలకు విద్యార్థులను ఎంపిక చేసినట్లు" తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జాయింట్ సెక్రటరీ రాజు, వైస్ ప్రెసిడెంట్ అశోక్, టెక్నికల్ కమిటీ మెంబర్స్ శేఖర్, సునీల్, మల్లికార్జున్, భద్రం, మణికంఠ, హర్ష, స్పోర్ట్స్ స్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు గోపాల్, ప్రభాకర్, శంకర్, ఇతర సభ్యులు, క్రీడాకారుల తల్లిదండ్రులు, పాఠశాలల శారీరక విద్య ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లైబ్రరీ గదుల శిలాఫలక ఆవిష్కరణ



**దోమ, మేజర్ న్యూస్ (జూలై 29):** నూతన విద్యా విధానం 2020 అనుగుణంగా లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం శ్రీ పాఠశాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాదాపూర్ గత సంవత్సరం ఎంపిక అయ్యారు. అందులో భాగంగా చేయవలసిన వివిధ అంశాలకు అనుగుణంగా పాఠశాలలో విద్యార్థులను -ఎక్స్పోజర్ విజిట్ కు తీసుకువెళ్ళడం, క్షేత్ర పరిశీలనలు, ప్రయోగాలు, వార్షికోత్సవ నిర్వహణ, పాఠశాలలో మరమ్మత్తులు, గణిత దినోత్సవం, సైన్స్ దినోత్స వం,కాంప్లెక్స్ లెవెల్ సైన్స్ ఫెయిర్, జిల్లా రాష్ట్ర, జాతీయస్థాయిలో విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొనడం, మండల జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీ పరీక్షల లోపల విజేతలు కావడం మొదలగు కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహి ంచినం దుకు గాను వికారాబాద్ జిల్లాలో ఉత్తమ పి.యం. శ్రీ.పాఠ శాలలగా దాదాపూర్ ఉన్నత పాఠశాల ఎన్నుకోబడింది. అందుకుగాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మంజూరు



కాపాడిన అటల్ టింకరింగ్, గ్రంథాలయ గదుల శిలాఫలకం ఆవిష్కరణ మంగళ వారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మండల విద్యాధికారి వెంకట్ ,పాఠ శాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్, ఏ.ఈ. పరుశు రాం, కేశవులు,పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనసూయ, పాఠశాల ఉపాధ్యాయు లు, గ్రామ పెద్దలు, శేఖర్, చందర్, వెంకటయ్య, మహమ్మద్ ఖాన్, ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి



**కీసర,మేజర్ న్యూస్,(జులై 29):** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నాగుల పంచమి పండుగను ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే మహిళలు, పిల్లలు పెద్దలు అందరూ తలారస్నానమాచరించి, నూతన వస్త్రాలు ధరించి, నాగుల పుట్టలు, ఆలయాల వద్దకు వెళ్లి పుట్టలలో నాగ దేవతకు ఇష్టమైన చిమ్మిలి, చలిమిడి, అరటిపళ్లను, పాలను పోసి పూజలు నిర్వహించారు. తమ కుటుంబాల్లోని పిల్లాపాపలను సల్లంగా ఉండేలా చూడాలని మొక్కుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు..



పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 29)** కుల్కచర్ల మండల వ్యాప్తంగా నాగపంచమి వేడుకలు మంగళవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆయా గ్రామాల మహిళలు నియమనిష్ఠలతో ప్రత్యేక పూజలు చేశారు. సందర్శకులతో ఆలయం కిక్కిరిసింది. అమ్మవారికి పసుపు,కుంకుమ,కుడుక తదితర కానుకలు సమర్పించారు. పుట్టలో పాలు, గుడ్డు,బెల్లం పానకం సమర్పించారు. నమ్మినవారికి కొంగు బంగారం మవునని ప్రగాఢ నమ్మకం ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆలయ పూజారులు ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నాగులకు పూజలు చేస్తున్న మహిళలు

# విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి



మృతి చెందిన ప్రభాకర్ (ఫైల్ ఫోటో)

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 29):** విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం బోయిని ప్రభాకర్ (38) వృత్తిరీత్యా మేస్త్రి పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు. మేస్త్రి పని నిర్వహించేందుకు షాద్ నగర్ పట్టణంలో మేస్త్రి పని నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. వృద్ధునికి భార్య సంతోష, ఓ కూతురు, కుమారుడు ఉన్నారు. ప్రభాకర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సూర్య
www.suryaa.com
బుధవారం
30 జూలై 2025

# ఐదవ అంతస్తు భవనం పైనుండి కిందపడి ఓ కార్మికుడి మృతి

**▶▶ పివిఆర్ డెవలపర్స్ యజమాన్యం నిర్లక్ష్యం వల్లనే కార్మకుడి మృతి ▶▶ భద్రత నివారణ చర్యలు పాటించకపోవడం వలన ఘటన ▶▶ పివిఆర్ డెవలపర్స్ యజమాన్యంపై కేసు నమోదు**



శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 29) 6 అంతస్తుల భవనం పై నుండి కిందపడి ప్రమాదవశత్తు ఓ కార్మికుడు కింద పడి మృతి చెందిన సంఘటన శంకరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోని గాయత్రి ఆసుపత్రి వెనుక భాగంలో పివిఆర్ డెవలపర్స్ నిర్మిస్తున్న అపార్ట్మెంట్లో, వికారాబాద్ జిల్లా, చౌడాపూర్ మండలం లింగంపల్లి తండాకు చెందిన సేనావత్ సంతోష్ (33), సూపర్వైజర్ గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే అపార్ట్మెంట్లో పనికి వెళ్లగా, మంగళవారం ఉదయం పనిచేస్తుండగా ఐదవ అంతస్తు నుండి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. వెంటనే తోటి కార్మికులు గాయపడిన సంతోష్ ను దగ్గరలోని గాయత్రి ఆసుపత్రికి తీసుకెళ్లగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. వెంటనే మృతదేహాన్ని పోలీసులు, చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అపార్ట్మెంట్ యాజమాన్యం ఎలాంటి భద్రత నివారణ చర్యలు తీసుకోకపోవడం వల్లనే తన భర్త మృతి చెందాడని మృతుడి భార్య సంతోష పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు, పివిఆర్ డెవలపర్స్ యజమాన్యంపై కేసు నమోదు చేశామని, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పివిఆర్ డెవలపర్స్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే కార్మికుడు మృతి చెందాడని, వెంటనే యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని, ఇకముందు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మృతడి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ కేంద్రంలో ఇప్పటికీ ఎన్నో అపార్ట్మెంట్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు భద్రత నివారణలు తీసుకొని యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.



నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్స్ యజమాన్యం కార్మికులకు భద్రతా నివారణ చర్యలు చేపట్టాలి

శంకర్పల్లిలో నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్స్ యజమానులు కార్మికులకు భద్రతా నివారణ చర్యలు తీసుకోవాలని సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కనీసం కార్మికులకు కావలసిన సదుపాయాలు కల్పించాలని, కార్మికులకు వారి క్షేమం కోసం చట్టపరమైన అనుమతులు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణాల వద్ద భద్రత నివారణ చర్యలు తీసుకొని యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా క్యాబినెట్ ఇన్వెస్టిచూర్ సెర్మని వేడుకలు








శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 29) శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో క్యాబినెట్ ఇన్వెస్టిచూర్ సెర్మని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శంకర్పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటినుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని, నాయకత్వ లక్షణాలు కలిగి ఉండడం వలన ఇతరులకు సేవ చేసే లక్షణాలు వస్తాయని అన్నారు. అందరితో కలిసిమెలిసి ఉండే గుణాన్ని మరియు సేవా భావాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పట్ల కూడా అవగాహన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ జి ఎం గోపాల్ రెడ్డి, డిజియం వల్లి కుమార్, ప్రధానోపాధ్యాయురాలు దివ్య, ఉపాధ్యాయులు కనకరాజు, అనూష, వనిత, శ్రీకాంత్, కార్తీక్,సనోవర, భాగ్యలక్ష్మి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

**శ్రీ చైతన్య ప్రధాన ఉపాధ్యాయురాలు వింధ్య**



గండిపేట్ మేజర్ న్యూస్ (జులై 29) భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలంటే విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అత్తాపూర్ శ్రీ చైతన్య పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వింధ్య వెల్లడించారు. విద్యార్థులు క్రమశిక్షణ అలవరచుకోవడానికి బుధవారం విద్యార్థులకు ఎన్నికల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు వింధ్య పాల్గొని ఎన్నికల్లో గెలిచిన హెడ్ బాయ్స్, హెడ్ గర్ల్స్, స్పోర్ట్స్ కెప్టెన్, హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్ లకు బ్యాడ్జెస్, మెడల్స్ అందించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ. తమ పాఠశాలలో విద్యార్థులకు ప్రతి విద్యా సంవత్సరం పరికరంతో పాటు కరికులం ఆక్టివిటీస్ పకడ్బందీగా చేపడతామన్నారు. తద్వారా విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతోపాటు. సామాజిక బాధ్యత అవగాహన. ప్రాపంచిక విషయాలతో అనేక అంశాలు విజ్ఞానం నైపుణ్యం పెంపొందుతాయన్నారు. ఇన్ని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడంతోపాటు విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. అందువల్లనే అత్తాపూర్ శ్రీ చైతన్య పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని ఉద్ఘటించారు. పాఠశాల అంటే విద్యార్థులకు కేవలం పాఠంశాలను బోధించడమే కాకుండా భవిష్యత్తులో వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్య సమయస్ఫూర్తితో పరిష్కరించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సవర్ అలీ, అకాడమిక్ డిన్ రాజేందర్ రెడ్డి, సి సి బ్యాచ్ ఇంచార్జ్, సి సి ఏ ఇంచార్జ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ దోమల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మాన్సూన్ దోమలను ఎదుర్కొని ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని జిహెచ్ఎంసి అధికారులు కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మంగళవారం హిమాయత్ నగర్ డివిజన్లోని ఓల్డ్ కమీల, బషీర్బాగ్ ,అవంతి నగర్ బస్తీలలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా, బోదకాలు, టైఫాయిడ్ వంటి అనారోగ్యత కు కారణం దోమలు అని వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో నీరు నిల్వ ఉండకు ండా చూసుకోవాలని అధికా రులు ప్రజలకు వివరించారు. దోమల నిర్మూ లన పై అవగాహన పెంచుకొని ఆరోగ్య కరంగా ప్రజలు ఉండాలని కార్పొరేటర్ ప్రజ లకు విజ్ఞప్తి చేశారు.

## అక్రమ ఇసుకవ్యాపారుల పట్ల పోలీసుల ఉదాసీనత తగదు

**★ఇందిరమ్మ ఇండ్ల పేరుతో స్థానికంగా వున్న వాగుల్లోనుండి రాత్రివేళల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నవారిపై పోలీసులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదు : మాడ్గుల మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 29): ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కొందరు అక్రమ ఇసుకవ్యాపారులు రాత్రి, పగలు తేడా లేకుండ స్థానికంగా వున్న వాగుల్లో నుండి ఇసుక తరలింపుకు పాల్పడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ ఆరోపించారు. ఈనెల 28న మాడ్గుల మండలం జర్పులతాండలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కొందరు వ్యక్తులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ స్థలంలో కాకుండ తాండలోని ఒకచోట డంప్ చేస్తుండగా ఈ విషయాన్ని మాడ్గుల సి.ఐకి, 100 నెంబర్‌కు డయల్‌చేసి సమాచారం ఇచ్చినా ఎలాంటి చర్యలు లేకపోవడం విడ్డూరంగా వుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఒకక జర్పులతాండలనే కాకుండ ఇటీవల ఆర్కపల్లి గ్రామపంచాయతి పరిధిలోని ఆశిరెడ్డిపల్లిలో రాత్రిపూట అక్రమంగా ఇసుక తరలిస్తున్నవారి గురించి సమాచారం ఇచ్చినవారినే పోలీసులు భయపెట్టడం ఎంతవరకు సమంజసమని, అక్రమ ఇసుక వ్యాపారుల పట్ల పోలీసులు ఉదాసీనతగా వ్యవహరించడంలో మతలబు ఏంటని మాజీ ఎంపిపి ప్రశ్నించారు. మాడ్గుల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక వ్యాపారుల ఆగడాలపై, సమాచారం ఇచ్చినా పట్టించుకోని పోలీసుల తీరుపై జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన వివరించారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 29): సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్లకోసం స్పాట్ కౌన్సిలింగ్ కార్యక్రమంలో చేపడుతున్నట్లు గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ కిరణ్ మంగళవారం పత్రిక ప్రకటలో తెలిపారు. గురుకుల కళాశాలలో పరిమిత ఖాళీల భర్తీ చ ే య ్ ు ు ట స ్ ు ఎంపీసీ,బైపీసీ,సీఈసీ,హెచ్ఈసీ గ్రూపులలో స్పాట్ కౌన్సిలింగ్ కోసం ఈ నెల 31 గురువారం సంబంధిత కళాశాల వద్ద నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థి 2025లో ఎస్ఎస్‌సీ/సీబీఎస్/ఐసీఎస్ తెలుగు లేదా ఆంగ్ల మాధ్యంలో ఒకే సారి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఎంపీసీ, బైపీఎస్ గణితం,సైన్స్ మార్కుల ఆధారంగా, సీఈసీ గ్రూపులు సోషల్ స్టడీస్ మార్కులు ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఏ కళాశాలలో అయినా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఆదాయ,కుల,జనన ధృవీకరణ పత్రాలు (మీసేవా నుండి జారీ అయిన 2024 ) పత్రాలు సమర్పించాలని, సంవత్సర ఆదాయం పట్టణ ప్రాంతం 2 లక్షలు, గ్రామీణ ప్రాంతం 1.5 లక్షల లోపు ఉండాలని సూచించారు. అన్ని ఓరిజినల్ సర్టిఫికెట్లు, మూడు జిరాక్స్ సెట్‌లు మూడు పాస్‌పోర్ట్ సైజ్ పోటోలు తీసుకరావాలని, రిజిస్ట్రేషన్ ఉదయం 9 గంటల నుండి 1 గంటల మాత్రమే స్వీకరించడం జరుగుతుందని మధ్యాహ్నం 2 గంటలకు కౌన్సిలింగ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు మీ సమీపంలోని గురుకుల ప్రిన్సిపల్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఘనంగా చింతలకుంట శ్రీ కనకదుర్గ అమ్మ వారి బోనాల ఉత్సవాలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, గౌడ సంఘాల జె.ఎ.సి కో చైర్మన్ కూరెళ్ల వేములయ్యగౌడ్ ఆధ్వర్యంలో చింతలకుంట శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మ వారి ఆలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. పుసుపు, కుంకుమలు, పూలు పండ్లు, వేపాకుల మాలలతో మట్టి కుండల బోనంతో, కాంతివంతమైన జ్యోతులతో, పోతురాజుల ఆటలతో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా, కనుల పండువగా జరగడం సంతోషదాయకంగా ఉందని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఆషాఢ, శ్రావణ మాసాలలో జరిగే బోనాల పండుగ తెలంగాణ సమాజానికి ఎంతో ప్రత్యేకం అన్నారు. గౌడ సంఘాల జెఎసి కో చైర్మన్ కూరెళ్ల వేములయ్యగౌడ్ మాట్లాడుతూ చింతలకుంటలో అమ్మ వారి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయని భక్తులు, కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై మాత అసోసియేట్స్ చైర్మన్ గోల్డ్ మాన్ బక్కి బాబుగౌడ్, వరుణ్ డెవలపర్స్ సి.ఎం.డి డా. రమేష్‌నాయుడు, పి.వి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

**● అర్హులందరికీ ఇళ్లు అందేలా కృషి చేస్తున్నాం ● మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేతలు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 29):** పేదల కలల ఇల్లు సాధ్యం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్ తెలిపారు. మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామంలో లబ్ధిదారులకు నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులను ఆయన మున్సిపల్ హౌసింగ్ ఏఈ కమలాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి, సీనియర్ నాయకులు కోరని భగవాన్ దాస్, డి. గోపాల్, పాలకుర్తి మురళి గౌడ్, సింగిరెడ్డి రఘుపతి రెడ్డి, శంకూరి హరిశంకర్, గువ్వ సంధ్య సురేష్ ముదిరాజ్, దాసరి శారద శంకర్ యాదవ్ తదితరులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులకు అవసరమైన సూచనలు అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ,.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేదలకు భరోసాగా నిలుస్తోందన్నారు. ఇప్పటికే సన్నబియ్యం పంపిణీ, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, వడ్లకు బోనస్, రైతు భరోసా, ఉద్యోగ నియామకాలు వంటి పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కమలాకర్, మున్సిపల్ అధికారులు జైపాల్ రెడ్డి, బిల్ కలెక్టర్ సహదేవ్, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఇంటింటికి మద్యం

## క్యాబినెట్ ఆమోదించడం సిగ్గుచేటు

**● బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగల అశోక్**



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 29)ః** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయలేక ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక తెలంగాణ ప్రజలను మత్తులో ముంచి కాలం గడపాలని చూస్తుందని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్‌కెసిఆర్ పాలనలో ఇంటి ఇంటికి తాగునీళ్లు ఇస్తే కాంగ్రెస్ పాలనలో గ్రామ గ్రామానికి వైన్స్ షాపులు ఇస్తున్నారునిన్న జరిగిన క్యాబినెట్లో ఇప్పటినుండి మున్సిపాలిటీ ఒక పబ్బులు గ్రామానికి ఒక వైన్స్ పెట్టి రాష్ట్ర ఆదాయం దండుకోవాలని మంత్రులు ఆలోచన విరమించుకోవాలన్నారు. గతంలో రేవంత్ రెడ్డి కేసిఆర్ తెలంగాణను తాగుబోతు తెలంగాణగా మార్చిందని ఆరోపించి ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మద్యపానం నిషేధిస్తా అని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక మద్యం పాలసీ చట్ట సవరణ చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రస్తుతం ఉన్న వైన్ షాప్‌ల లైసెన్సులను ఫీజు 2లక్ష రూపాయలు ఉన్నదాన్ని 3 మూడు లక్షలకు పెంచడం ఏమిటి అన్నారు. మేనిఫెస్టోలో తెలంగాణ యువతకు నిరుద్యో గులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక విచ్చలవిడిగా మద్యం విక్రయించి తెలంగాణ యువతను మద్యం మత్తులో ముంచాలని కుట్ర జరుగుతోందన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు...

**కమిషనర్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి**



వైద్య శిబిరంలో పాల్గొన్న కమిషనర్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూలై29):** ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు అని అలియాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ చంద్రశేఖర్, అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి అన్నారు.అలియాబాద్ మున్సిపాలిటీలో మంగళవారం మెడిసిటి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 183 మందికి పలు వైద్య పరీక్షలు చేసి, అందులో 130 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేసి, ఆపరేషన్లు, ప్రత్యేక పరీక్షలు అవసరమైన 53 మందిని హాస్పిటల్‌కు తరలించి ఉచిత ఆపరేషన్లు నిర్వహించనున్నారు.

సందర్భంగా కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.....

మెడిసిటీ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం అభినందనీయమని కొని ఆడారు. ఇటువంటి వైద్య శిబిరాలు పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో బండి రాంరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ లింగం,డాక్టర్లు ప్రీతి, సారిక, శిజా,దీప్తి, మార్కెటింగ్ ఆఫీసర్స్ సత్యనారాయణ, నాగార్జున, నర్సులు త్రివేణి, రజినీకాంత్, ఫార్మసీ కావ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం అవసరం

**● మున్సిపల్ ప్రత్యేక అధికారిణి పుష్పలత ● కమిషనర్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య, అభివృద్ధి పనుల తనిఖీ**



**కీసర,మేజర్ న్యూస్ (జూలై 29):** "ప్రజల భాగస్వామ్యం లేకుండా శుభ్రమైన మున్సిపాలిటీ సాధ్యం కాదు," అని దమ్మాయిగూడ మున్సిపల్ ప్రత్యేక అధికారిణి ఆర్. పుష్పలత పేర్కొన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఆమె మున్సిపాలిటీలో చేపట్టిన పలు అభివృద్ధి, పారిశుధ్య పనులను సమీక్షించారు. కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారుల బృందం పాల్గొని మౌలిక సదుపాయాల నిర్వహణను పరిశీలించారు.పరిశీలన సందర్భంగా... రోడ్లపైన పేరుకుపోయిన చెత్తను తొలగించారు. డ్రైన్ల శుభ్రత, పిచ్చి మొక్కల తొలగింపు, మొక్కల పంపిణీ, హరితహారం, వ్యాపార లైసెన్సుల తనిఖీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,..."ఇంటింటా తడి, పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలు నాటడం వంటి అంశాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఇది మనందరిది కర్తవ్యంగా భావించాలి," అని ఆర్. పుష్పలత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఈ బాలమురళి, మున్సిపల్ మేనేజర్ ఎ. వెంకటేశం, కార్యదర్శి నారాయణ గౌడ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నాగుల పంచమి సంబరాలు...

# దేవాలయాల వద్ద భక్తుల రద్దీ

**● మహిళలు, చిన్నారులు పుట్టల వద్ద పూజలు**
**● ఆవుపాలతో నాగదేవతలకు నైవేద్యం**



మేడ్చల్‌లో నాగ దేవత ఆలయం వద్ద పుట్టలో పాలు పోస్తున్న భక్తులు..

**మేడ్చల్, మేజర్ న్యూస్(జూలై 29):** నాగుల పంచమి పండుగను పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా పలు ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో పండుగ వేడుకలు మంగళవారం నిర్వహించారు. మహిళలు, చిన్నారులు కొత్త వస్త్రాలు ధరించి పుట్టల వద్ద నాగదేవతలకు పూజలు చేశారు. పాముల కోసం ఆవుపాలు, పండ్లు, జొన్న పేలాలతో ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.

నాగదోష నివారణ, పిల్లల ఆరోగ్యం, కుటుంబ ఐశ్వర్యం కోసం ఈ పూజలు నిర్వహిస్తున్నామని భక్తులు తెలిపారు. సంతాన ప్రాప్తికి నాగుల పూజల వల్ల ఫలితం లభిస్తుందనే నమ్మకంతో ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. పలు చోట్ల జొన్న పేలాల గిరగులు ఏర్పాటు చేసి నాగదేవతలకు సారే సమర్పించడం విశేషంగా సాగింది.ఈ సందర్భంగా వ్రతాలు నిర్వహించిన మహిళలతోపాటు దేవాలయాల వద్ద భక్తుల రద్దీ కనిపించింది. సంప్రదాయ ఉత్సాహంతో పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జంగయ్యను జైలుకు పంపడం అప్రజాస్వామ్యం

**● మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్**



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 29)ః** బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జంగయ్యను జైలుకు పంపడం అప్రజాస్వామ్యం అని మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ అన్నారు. గత కొంతకాలంగా కేసీఆర్ మరియు కేటీఆర్ కుటుంబాన్ని టార్గెట్ గా చేసుకొని జుగుప్సాకరమైన శీర్షికలు పెడుతూ, వార్తలు ప్రసారం చేయడంతో మహా టీవీ ఉద్దేశపూర్వకంగా ప్రసారం చేస్తున్న నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు తప్పు అని శాంతియుతంగా నిరసన తెలుపడానికి వెళ్లిన వికారాబాద్ నియోజకవర్గం, జైదుపల్లి గ్రామ వాసి అయిన ఃఖీఖిగ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య గారిని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గం అని అన్నారు. జంగయ్యను అరెస్టు చేసి 22 రోజుల పాటు చంచల్ గూడ జైలులో ఉంచడం, అతడి అరెస్టుకు సంబంధించిన సమాచారం కుటుంబ సభ్యులకు గానీ, సన్నిహితులకు గానీ తెలుపకుండా గోప్యంగా ఉంచడం మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు అతడిపై దాడి చేయడం అమానుష చర్యలు. జుగుప్సాకరమైన శీర్షికలు పెడుతూ ఇతరుల వ్యక్తిగత ప్రతిష్టకు భంగం వాటిల్లేలా, కుటుంబ ప్రతిష్టను దెబ్బతీసేలా వార్తలు ప్రసారం చేసిన మహా టీవీ మీద లేని చర్యలు... ప్రజాస్వామ్యంలో ఇటువంటి వాటికి తావులేదని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడానికి వెళ్లిన వారిపైన ఉండటం సిగ్గు చేటు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇలాంటి చర్యలు చేపడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు.

# లగచర్ల సంఘటనలో రైతులకు ఊరట

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 29):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలంలో ఇండస్ట్రియల్ కారిడార్ భూసేకరణలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఇతర అధికారులపై దాడికి పాల్పడిన సంఘటనలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పలువురు రైతులపై అప్పట్లో కేసులు నమోదయ్యాయి. అధికారులపై దాడి సంఘటనలో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించగా షరతులతో కూడిన బెయిల్‌పై విడుదలయ్యారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యేతో పాటు రైతులు నాంపల్లి కోర్టులో హాజరయ్యారు. పొలాలకు వెళ్లాల్సిన రైతులు కోర్టుకు వస్తున్నారని, హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని న్యాయవాది వాదనలు వినిపించారు. న్యాయస్థానం మినహాయింపు ఇస్తూ కోర్టు నుంచి సమన్లు వచ్చిన తర్వాత హాజరు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొనట్లు తెలిసింది.

# ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం







శంకర్పల్లి మేజర్ న్యూస్ (జులై 29) శంకర్పల్లిలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సిఐఎస్ఎఫ్ ఫైర్ రింగ్ బానూరు వారి ఆధ్వర్యంలో అగ్నిమాపక భద్రత, విపత్తుల గురించి మంగళవారం రోజున అవగాహన కల్పించారు. సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ శ్రీరామ్, అసిస్టెంట్ కమాండెట్ అశోక్ అలీఖాన్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్నిమాపక భద్రత, విపత్తు నిర్వహణపై మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పించారు. ఇంట్లో ఎప్పుడైనా గ్యాస్ లీక్ అయినప్పుడు ఎవరు భయపడకుండా, దాన్ని ఎలా ఆర్పాలో చూపించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు భయపడకుండా, అప్పటికప్పుడు ప్రమాదాల నుండి తప్పించుకోవడానికి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో విద్యార్థులకు సూచించారు. ప్రమాదాల సమయంలో తీసుకునే నిర్ణయాల వలన ప్రమాదాల బారి నుండి తప్పించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు బుద్ధుడితో నా ప్రయాణం నాటక ప్రదర్శన



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూలై 30) బుద్ధుడితో నా ప్రయాణం నాటక ప్రదర్శన నేడు మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ లోని పీవీ కన్వెన్షన్ లో సాయంత్రం 5 గంటలకు ఉంటుందని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ బౌద్ నాగ తెలిపారు. నేటి ఆధునిక కాలంలో కొత్త టెక్నాలజీతో చాలా అద్భుతంగా కె కె .రాజా ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ సమర్పణలో ఈ నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. బుద్ధుని జ్ఞానోదయం, ధ్యానం, శాంతి సందేశం వంటి అంశాలను కళ్లకు కట్టినట్లుగా నాటకంలో సంభాషణలు, పాటలు, నృత్యాల రూపంలో బుద్ధి జీవిత చరిత్ర వివరించనున్నారని, కళాకారులు అద్భుత నటనక ప్రదర్శన వేయ్యనున్నారని తెలిపారు. రంగారెడ్డి హైదరాబాద్, వికారాబాద్ జిల్లాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై బుద్ధుడితో నా ప్రయాణ నాటక ప్రదర్శనను తిలకించగలరని కోరారు.

## ఘనంగా 'మైసమ్మ దేవాలయ దశమ వార్షికోత్సవం'

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆలయాలు భారతదేశం సంపద అని, ఆధ్యాత్మికతకు నిలయాలైన ఆలయాల పురోభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారం అందిస్తానని గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. మంగళవారం న్యూ మిర్జాలగూడలోని వెంకటాద్రి నగర్ లోని శ్రీ మైసమ్మ దేవాలయ దశమ వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హజరైనారు.ఈ సందర్భంగా కార్పొరేటర్, ఆలయంలో అమ్మవారిని దర్శించుకు ని ప్రత్యేక పూజా కార్యక్ర మంలో పాల్గొని ఆశీస్సులు తీసుకు న్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ దంపతులను పూలమాల, శాలువాల తో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లా డుతూ, వెంకటాద్రినగర్ కాలనీలోని మైసమ్మ దేవాలయ దశమ వార్షికోత్సవ వేడుకలు ఇంత ఘనంగా జరుపుకోవడం, ఈ కార్యక్రమంలో తాను ముఖ్య అతిథిగా పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా భక్తులకు, ప్రజలకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి దయతో ప్రజ లు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ కాలనీ మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు.

## పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలి

ఎస్టీయు జిల్లా అధ్యక్షులు పుట్టపాగ ప్రవీణ్ కుమార్




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 29): రాష్ట్ర ప్రభుత్వం పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని ఎస్టీయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుట్టపాగ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కందుకూరు మండలంలోని మాధాపూర్, గుమ్మడవెల్లి, ఆకులమైలారం, మీర్‌ఖాన్‌పేట్, కందుకూరు, గైదూరు, ముచ్చర్ల పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఇప్పటికే రెండు సంవత్సరాలు కాల పరిమితి పూర్తయినందున ప్రజా ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా పీఆర్‌సీని,పెండింగ్ డీఏలు ఆరోగ్య కార్డులు, వెంటనే అమలు అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నూతన పెన్షన్ విధాన్ని రద్దు, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధనపు ప్రధానకార్యదర్శి సుధాకర్, ఉపాధ్యాక్షులు పరమేష్, మండల నాయకులు రాజు గౌడ్, శ్రీనివాస్ నాయక్, రమేష్ రెడ్డి, రమేష్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో కలవర పెడుతున్న ఓఏబి మూత్రవ్యవస్థ

మాదాపూర్ మేజర్ న్యూస్ : పిల్లల్లో ఓఏబీ (ఓవర్‌యాక్టివ్ బ్లాడర్) అనే మూత్ర సంబంధిత సమస్య తెలంగాణలో ఆందోళనకరంగా పెరుగుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది తాత్కాలికం కాదని, దీర్ఘకాలిక పరిణామాలను కలిగించే తీవ్రమైన సమస్యగా రూపుదిద్దుకుంటోందని వారు చెబుతున్నారు. ఈ సమస్య వల్ల పిల్లల్లో మానసిక ఒత్తిడి పెరుగుతోందే కాకుండా, వారి విద్యా ప్రగతి, సామాజిక స్వభావంపైనా ప్రతికూల ప్రభావం పడుతోంది. తరచూ మూత్రం పోవాలన్న తపన, నిద్రలో మూత్రస్రావం వంటి సమస్యలతో చిన్నారులు బాధపడుతు న్నారు. ఇది వారు సమాజంతో కలవడాన్ని, పాఠశాల విద్యను తర్జన భర్జనగా మార్చుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రముఖ యూరాలజిస్టు డా. పి.ఎం. సిద్ధలింగస్వామి వెల్లడించిన ప్రకారం, "ఇది కేవలం మూత్ర సంబంధిత సమస్య మాత్రమే కాదు. ఇది పిల్లల మానసిక స్థితి, విద్యార్హత, అభివృద్ధిపై ప్రభావం చూపే అంశం. చిన్నప్పటినుంచే దీనిని గుర్తించి సరైన చికిత్స అందించాలి." ఓఏబీ సమస్యను తేలికగా తీసుకోవడం వల్లే, చాలా తల్లిదండ్రులు దానిని సకాలంలో గుర్తించడంలో విఫలమవుతున్నారని నిపుణులు అంటున్నారు.

## శంషాబాద్‌లో ఘనంగా నాగుల పంచమి





శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 29) : శంషాబాద్ మున్సిపల్ కేంద్రం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో నాగుల పంచమి పండుగ సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయాబస్తీలకు చెందిన మహిళలు తమ తమ గ్రామాల సమీపంలో ఉన్న పాముల పుట్టల వద్దకు వెళ్లి పుట్టలను పసుపు కుంకుమలతో అందంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పుట్టలో పాలుపోసి ప్రత్యేకంగా తయారు చేసిన జొన్న పేలాలను పుట్టలపై ఉంచి పూజలు నిర్వహించారు. మరికొన్ని గ్రామాలకు చెందిన మహిళా భక్తులు ప్రముఖ చారిత్రాత్మక శ్రీ వేణికొండ సిద్దేశ్వర స్వామి ఆలయం లో ఉన్న జంట నాగుల విగ్రహాలకు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మొత్తం మీద నాగుల పంచమి పండుగ కు పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించడానికి పెద్ద ఎత్తున భక్తులు రాకపోకలు సాగిస్తుండడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. నాగుల పంచమి రోజు పుట్టపై పెట్టి పూజలు చేసిన జొన్న పే లాలను ప్రసాదంగా స్వీకరిస్తే రాఖీ పౌర్ణమి నాడు చంద్రుని చూసిన దోషం పోతుందని ఈ ప్రాంతం ప్రజల్లో నమ్మిక. అందుకోసమే ఈ పండగకు ప్రత్యేకత నెలకొందని పలువురు మహిళలు అభిప్రాయపడ్డారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 29)ఆమనగల్లు ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ కళాశాలలో మంగళవారంమెగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు ఏబీవీపీ నగర కార్యదర్శి పురుగుల శివ, ఏబీవీపీ నేషనల్ కళామంచ్ కో కన్వీనర్ మణికంఠ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థుల పక్షాన నిలబడి లాఠీల తూటాలకు భయపడకుండా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసి సాధించడంలో ముఖ్యపాత్ర పోషించినట్లు చెప్పారు. అదేవిధంగా గతంలో ఢిల్లీలో కేవలం ఐదు మందితో స్థాపించినటువంటి ఏబీవీపీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ దేశంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగి ఉందని వారుగుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు లండం మల్లేష్, క్రోట్ర సురేష్, చెన్నం శెట్టి మల్లేష్, ఎడవల్లి అంజి, శివ చారి, సుమన్ నాయక్, సాయి కూమార్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కేశంపేట మండలంలో ఎమ్మెల్యే పర్యటన

కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 29): కేశంపేట మండలంలోని పలు గ్రామాల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బుధవారం పర్యటించి అభివృద్ధి పనులు ప్రారంభించనున్నారని మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు వేములనర్వలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి చేస్తారు. 10.30 గంటలకు పుట్టోనిగూడలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులు, 11 గంటలకు అల్వాలలో మహిళ సంఘం, మంచినీటి పైపులైను, 24 గంటల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ప్రారంభించి ఈజీఎస్ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటనున్నారు. 11.45 గంటలకు కొత్తపేటలో ముదిరాజ్ భవన ప్రారంభోత్సవం, 12.30 గంటలకు సుందరాపురంలో నూతన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు కేశంపేట ఎస్సీకాలనీలో వాటర్‌ఫిల్టర్ ప్రారంభం, అనంతరం ఎస్సీ కమ్యూనిటి హాల్, అంగన్‌వాడీ భవనం, దివ్యాంగుల పునరావాస కేంద్రం భవన నిర్మాణాలను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు అశోక్‌రెడ్డి పంక్షన్ హాల్‌లో మండలంలోని లబ్దిదారులకు కొత్త రేషన్‌కార్డుల పంపిణి కార్యక్రమం ఉంటుందని వీరేష్ తెలిపారు.

# నాగ పంచమి సందర్భంగా విశేష పూజలు

● చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా నాగదేవత ఆరాధనలు, కళ్యాణోత్సవం



పుట్టలో పాలు పోస్తున్న దృశ్యం



కీసర,మేజర్ న్యూస్ (జూలై 29): నాగ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని చీర్యాల శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి నేతృత్వంలో నాగదేవత పుట్ట వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి.

అలాగే ఆలయంలోని శ్రీ వల్లి దేవసేన సమేత నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి పంచామృత నవకాల స్నాపన అభిషేకం, అనంతరం కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక

**ఆలయంలో కల్యాణోత్సవం..**

సంఖ్యలో పాల్గొని స్వామివారి దీవెనలందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "ప్రతీ ఏటా నాగ పంచమి సందర్భంగా దేవస్థానంలో ఈ విధంగా పూజలు జరగడం ఆనందదాయకం. భక్తుల ఉత్సాహం, విశ్వాసం ఎంతో గొప్పగా కనిపిస్తోంది. భక్తుల కోరికల మేరకు నాగదేవత పుట్ట అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతాం" అని తెలిపారు.

# ఫోర్జరీ కేసులో వ్యక్తికి మూడేళ్ల జైలు శిక్ష

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 29): నకిలీ పత్రాలు సృష్టించి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు యత్నించిన సంఘటనలో వ్యక్తికి కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్ మంగళవారం మూడేళ్ల సాధారణ జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కొడంగల్ ఎస్సై జీవీ.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు 2015వ సంవత్సరంలో కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామానికి చెందిన జైనుద్దీన్‌కు సంబంధించిన సర్వే నెం.297లో 38 గుంటలు, సర్వే నెం.41లో 11 గుంటలు మొత్తం ఎకరా తొమ్మిది గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన జీడీ మల్లేశం నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ కోసం కొడంగల్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా అప్పటి తహసీల్దార్ రవికుమార్ అవి నకిలీ పత్రాలుగా గుర్తించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై కె.సత్యనారాయణరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తుతో చార్జిషీట్‌ను కోర్టులో సమర్పించారు. ఈ కేసుపై కోర్టులో వాదోపవాదాల అనంతరం మంగళవారం నేరస్తుడు జీడీ మల్లేశంకు మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్సై జీవీ.సత్యనారాయణ తెలిపారు. ఈ కేసులో నేరస్తుడికి శిక్ష పడేలా చేసినట్లు పీపీ అభినయ్, ఎస్సై జీవీ సత్యనారాయణ, కోర్టు కానిస్టేబుల్ రమేశ్‌లు తెలిపారు.

# విలువలతో కూడిన బాధ్యతాయుత పౌరులుగా ఎదగండి

## సార్వత్రిక మానవ విలువలపై గీతంలో స్ఫూర్తిదాయక ప్రసంగం చేసిన గౌతమ్ రెడ్డి

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: విద్యార్థులు విలువలకు పెద్దపీట వేసి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సీఐఐ తెలంగాణ ఉపాధ్యక్షుడు, రీ-సస్టైనబిలిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఎం. గౌతమ్ రెడ్డి హితబోధ చేశారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని తొలి ఏడాది బీటెక్ విద్యార్థులను ఉద్దేశించిన మంగళవారం ఆయన సార్వత్రిక మానవ విలువల పై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.మానవ విలువల యొక్క నాలుగు ప్రధాన స్తంభాలు- నైతిక, సామాజిక, వ్యక్తిగత, ఆధ్యాత్మిక లతో కూడిన బాధ్యతాయుతమైన,దయగల వ్యక్తులను నిర్మించడం యొక్క ప్రాముఖ్యతను గౌతమ్ వివరించారు.నిజాయితీ, సమగ్రత, న్యాయబద్ధత, జవాబుదారీతనం వంటి నైతిక విలువలు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని చెప్పారు. గౌరవం, సానుభూతి, సహకారం, సహనం వంటి సామాజిక విలువలు సామరస్యపూర్వక జీవనానికి అవసరమన్నారు.వ్యక్తిగత వృద్ధి, ఆత్మగౌరవం, ఆశయం, పట్టుదల వంటి వ్యక్తిగత విలువలను ఆచరించాలని సూచించారు. కరుణ, క్షమ, వినయం, మానవత్వం, సానుభూతి వంటి మతంతో సంబంధంలేని ఆధ్యాత్మిక విలువలు వినయాన్ని పెంపొందిస్తాయని గౌతమ్ రెడ్డి చెప్పారు. స్థిరత్వం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు (ఎస్డీజీలు) మద్దతు ఇవ్వాలని గీతం బీటెక్ విద్యార్థులకు గౌతమ్ సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని, మనకు అందుబాటులో ఉన్న వనరులను అవసరమైన మేరకు ధర్మబద్ధంగా, భవిష్యత్తు తరాలను కూడా దృష్టిలో పెట్టుకుని వినియోగించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ఆహారాన్ని అవసరమైన మేరకు తృప్తిగా భుజించాలని, ఎట్టి పరిస్థితులలోనూ వృథా చేయకూడదన్నారు. మెరుగైన భవిష్యత్తు కోసం పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించాలని ఆయన కోరారు. బీటెక్ విద్యార్థులు గీతంలో గడిపే నాలుగేళ్లూ పరివర్తన కలిగించే కాలం అవుతుందని, వ్యక్తిగత సంతృప్తిని సాధించడానికి, సమాజానికి సానుకూలంగా దోహదపడటానికి ఈ విలువలకు అనుగుణంగా జీవించాలని గౌతమ్ రెడ్డి సూచించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి అతిథిని సత్కరించి, స్వాగతించగా, ఈ కార్యక్రమాన్ని బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి. త్రినాథరావు సమన్వయం చేశారు.

# రోగనిరోధక శక్తిని నిలబెట్టుకోవాలి...

▸▸ పాఠశాల వయస్సులో బూస్టర్ షాట్లు అందించటం అత్యంత కీలకం ▸▸ కిమ్స్ కడెల్స్, చీఫ్ నియోనాటాలజిస్ట్, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ బాబు ఎస్ మదార్కర్

సిటీ బ్యూరో, జూలై 29: దేశంలో ఇటీవలి కాలంలో చిన్న పిల్లలకు టీకా కవరేజ్ పరంగా గణనీ యమైన విజయాన్ని సాధించిందని బాల్యంలోనే టీకాలు ఎక్కువగా తీసుకోవడం కనిపిస్తోందని కిమ్స్ కడెల్స్, చీఫ్ నియోనాటాలజిస్ట్, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ బాబు ఎస్ మదార్కర్ తెలిపారు. ప్రజారోగ్య నిపుణులు టీకా షెడ్యూల్‌లో ఒక కీలకమైన విండో తరచుగా గుర్తించబడదని, డిఫ్తీరియా, టెటనస్, పెర్టుసిస్ (డిటిపి), పోలియో బూస్టర్ మోతాదు 4%-%6 సంవత్సరాలలో సిఫార్సు చేయబడిందని గుర్తు చేశారు.

చిన్న వయసులో అందించబడిన టీకాల వల్ల కలిగే రోగనిరోధక శక్తి, ప్రారంభ సంవత్సరాల్లో బలంగా ఉన్నప్పటికీ, కాలక్రమేణా తగ్గుతుందని, ఒక చిన్నారి పాఠశాలకు వెళ్లడం ప్రారంభించే సమయానికి, ఈ వ్యాధులకు వ్యతిరేకంగా వారి యాంటీబాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నట్లు పేర్కొన్నారు.

4-6 సంవత్సరాల వయస్సు అనేది పిల్లలకు టీకాల నుండి రక్షణ తగ్గడం ప్రారంభించే వయసని శాస్త్రీయంగా గుర్తించబడింది అని వెల్లడించారు. ఈ దశలో డిటిపి పోలియో బూస్టర్‌లను అందించడం ద్వారా రోగనిరోధక శక్తిని పునర్నిర్మించగలమని అన్నారు.

## ఇంటర్మీడియట్‌లో
# తక్షణ ప్రవేశాలు

● అనంతగిరి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డి.రమాదేవి



వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 29)ః అనంతగిరి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ప్రస్తుత విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ లో తక్షణ ప్రవేశాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ డి.రమాదేవి గారు తెలిపారు. ఖాళీగా ఉన్న బైపిసి,ఎంపిసి గ్రూపుల్లో ఎంపికైన వారికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. విద్యార్థులు ఈ నెల 31వ తేదీన ఉదయం 9:00 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు(కులం, ఆదాయం, పదవ తరగతి మెమో :1బబి సారి పాసైన మెమో) 3 పాస్ పోర్టుసైజ్ ఫోటోలు,3 సెట్ల జీరాక్స్ కాపీలు తీసుకొని హాజరుకావాలని తెలిపారు. అభ్యర్థుల నుండి అప్లికేషన్లు మధ్యాహ్నం 1:00 గంటల వరకే తీసుకోబడును. అదేరోజు సాయంత్రం. 4:00 గంటలకు అర్హుల జాబితాను ప్రదర్శిస్తామని తెలియజేశారు.

## నాగులపంచమి సందర్భంగా దోమ మండల తహసీల్దార్ గోవిందమ్మ ప్రత్యేక పూజలు



దోమ, మేజర్‌న్యూస్ (జులై 29)ః దోమ మండలకేంద్రంలో నాగుల పంచమి సందర్భంగా దేవాలయంలోనాగదేవతకు పాలు పోసి పూజలు చేసిన దోమ మండల తహసీల్దార్ గోవిందమ్మ. ప్రజలు సుఖ సంతోషాలతో కలిసిమెలిసి ఉండాలని నాగదేవత దీవెనలు అందరిపై ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జె. వెంకటయ్య, మహిళాలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు



పూజలు చేస్తున్న భక్తులు

చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూలై 30): చేవెళ్ల మున్సిపాలిటీతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం నాగుల పంచమి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు కుటుంబ సమేతంగా పుట్టల దగ్గరకి వెళ్లి పసుపు, కుంకుమ చల్లి కొబ్బరికాయలు కొట్టి నాగదేవత పూజలు చేశారు. అదేవిధంగా పుట్టలో, నాగదేవత విగ్రహాలకు పాలు పోసి నాగమ్మ తల్లి చల్లగా చూడు అంటూ వేడుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా దీవించు తల్లి అంటూ నాగమ్మను వేడుకొని మొక్కలు తీర్చుకున్నారు.